
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 19 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :30 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 22 జాబితాలో పొరపాటుగా
# నమోదైన పట్టా భూములను పరిశీలిస్తాం



ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

శంషాబాద్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని భూ రికార్డులు పరిశీలన

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న
# వారిపై చర్యలు తీసుకోవాలి



సేవాలాల్ మహారాజ్ లారీ బ్రిక్స్ అండ్ సాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమ్లా నాయక్

ఇతర రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు లారీలను పట్టుకున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

అత్తాపూర్ పోలీసులకు అప్పగింత, పోలీసులు, మైనింగ్ అధికారులు తనిఖీలు



## అగ్ని ప్రమాదాలను ముందుగా గుర్తించే
# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

సరళీకృత ప్రొవిజనల్ ఎన్ఓసీలు భవనాలు, వివిధ సంస్థలకు ప్రొవిజనల్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను సరళీకరించి, వేగవంతమైన, పారదర్శకమైన,ప్రజలకు అనుకూలమైన విధానాన్ని అమలు చేయడంపై వర్క్‌షాప్‌లో దృష్టి సారించవచ్చు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అగ్నిమాపక భద్రతా అనుమతుల ప్రక్రియను సరళీకరించడం ద్వారా అనవసరమైన జాప్యాలను తగ్గించవచ్చు. అయితే, అత్యవసరమైన అగ్నిమాపక భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండకూడదు. సాంకేతికత ఆధారిత అగ్నిమాపక భద్రత, అగ్ని ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సెన్సర్లు, డ్రోన్లు, డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు వంటి ఆధునిక సాంకేతికతలను విస్తృతంగా వినియోగించాలి. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఆధునిక పొగ, ఉష్ణోగ్రత, గ్యాస్ సెన్సర్లు రియల్‌టైమ్‌లో ప్రమాద సంకేతాలను గుర్తించి హెచ్చరికలు జారీ చేయడం ద్వారా భవనాల్లోని ప్రజలు, అత్యవసర సేవా సిబ్బంది వేగంగా స్పందించేందుకు సహాయపడతాయి.స్మార్ట్ ఫైర్ డిటెక్షన్, ఏఐ ఆధారిత నిఘా,విశ్లేషణ వ్యవస్థల ద్వారా పొగ, మంటలు, అసాధారణ ఉష్ణోగ్రతలను ప్రారంభ దశలోనే గుర్తించి, పెద్ద ప్రమాదాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవచ్చు

## కౌకూర్‌లో వెలుగులు..
# భద్రతకు పెద్దపీట



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళు_న్నట్లు మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు నాయకత్వంలో యాప్రాల్ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 'మిషన్ బ్రైట్ కౌకూర్' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కౌకూర్‌లోని సమాల లక్ష్మీనగర్ ప్రాంతంలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, సురక్షిత రాకపోకలు కల్పించే ఉద్దేశంతో



# ఒకే ఇంట్లో 44 ఓట్లు

బంజారాహిల్స్,ఆగస్టు 18: సర్ ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించిన ఎన్నికల సంఘం ఆన్‌లైన్‌లో ఉంచడంతో పాటు రాజకీయ పార్టీలకు అందజేసింది. గ్రేటర్ పరిధిలో సుమారు 40శాతం ఓట్లను తొలగించి ముసాయిదాను ప్రచురించారు. ముసాయిదా జాబితాలో కొన్ని పోలింగ్ బూత్స్‌లో కొన్ని ఇండ్లలో అసాధారణంగా ఓటర్లు ఉన్నట్లు 'నమస్తే తెలంగాణ' పరిశీలనలో తేలడంతో సర్ ప్రక్రియ తీరుపై అనుమానాలు ప్రారంభమయ్యాయి. బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ఓ పోలింగ్ బూత్‌లో ఒకే ఇంటి నంబర్ మీద 44 మంది ఓటర్లు నమోదు కావడం వారిలో ఐదారు మంది మాత్రమే ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్న విషయాన్ని స్థానికంగా బీఎల్‌ఏలుగా పనిచేసిన పార్టీల నేతలతో పాటు స్థానికులు గుర్తించి షాక్‌కు గురయ్యారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నం 12లోని ఎమ్మెల్యే కాలనీలో పోలింగ్ బూత్ నంబర్ 237లో కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నివాసం ఎదురుగా ఉన్న జీ ప్లస్ 2 భవనంలో ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన కార్యాలయం, కాల్ సెంటర్ నడుస్తోంది. 8-2-684/250 నంబర్ గల ఈ ఇంటి నంబర్ మీద 44 మంది ఓటర్లు ఉన్నట్లు ముసాయిదా జాబితాలో పేర్కొనడంతో షాక్ తిన్న స్థానిక నాయకులు ఈ విషయాన్ని గురించి నమస్తే తెలంగాణ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆ ఇంటికి వెళ్లి పరిశీలించగా అక్కడ టచ్‌స్టోన్ ఫౌండేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థకు చెందిన కార్యాలయంతో పాటు కాల్‌సెంటర్ ఉన్నట్లు తేలింది. ఈ ఇంటి చిరునామా పేరుతో పోలింగ్ బూత్ నంబర్ 237లోని ఓటర్ క్రమసంఖ్య 447 నుంచి ఓటర్ క్రమసంఖ్య 489 దాకా మొత్తం 44మంది ఉన్నట్లు జాబితాలో ప్రచురించారు. వీరిలో కొంతమంది గతంలో ఇక్కడ ఉండేవారని, ప్రస్తుతం ఈ చిరుమానా పేర్కొన్న వారిలో చాలామంది వేర్వేరు ప్రాంతాల్లో నివాసముంటున్నారని స్థానికులు తెలిపారు. వీరికి సంబంధించిన దరఖాస్తు ఫారమ్స్ ఎవరు నింపారు..వాటిని తిరిగి సేకరించిన వారెవరు.. ఇక్కడ లేని వారి దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఎలా ఆమోదించారు అనే అంశాలపై స్థానిక బీఎల్‌ఏలు, నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్

శంషాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శంషాబాద్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు





**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ అన్నారు.
శంషాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ నేలపై సామాన్య ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి తన ధైర్యసాహసాలతో గోల్కొండ ఖిలాను పాలించే స్థాయికి చేరుకున్న పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడని అన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ తన పరాక్రమంతో పోరాటం చేసిన పాపన్న గౌడ్ ధైర్యం, తెగువ, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ గుప్త, గౌడ సంఘం నాయకులు సుధాకర్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, అశోక్ కుమార్ గౌడ్, చంద్రమోహన్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,మురళీ గౌడ్, నర్సిములు గౌడ్, యాదయ్య గౌడ్, విట్టల్ నాథ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మనోహర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ రావు,కొనమొల శ్రీనివాస్, పవిత్ర సాగర్, రాజేందర్, రమేష్, ఆనంద్,గుంటి చరణ్, శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాల చెందిన గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ముద్దు బిడ్డ సర్వాయి పాపన్న

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

హాజరైన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్



**కొత్తూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని షాద్ నగర్ లో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు,జాగీర్ దారులు,దేశ్ ముఖ్‌లు, భూస్వాముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు.


# 22 జాబితాలో పొరపాటుగా నమోదైన పట్టా భూములను పరిశీలిస్తాం

ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

శంషాబాద్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని భూ రికార్డులు పరిశీలన





రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి) 22–ఏ జాబితాకు సంబంధించిన అంశాలపై ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు మరియు చట్టపరంగా నిషేధిత జాబితాలో చేర్చాల్సిన భూములను మాత్రమే నిబంధనల ప్రకారం 22–ఏ జాబితాలో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ రికార్డుల నిర్వహణ, 22–ఏ జాబితాకు సంబంధించిన అంశాలు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులు, భూ రికార్డుల సవరణ ప్రక్రియ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ 22–ఏ జాబితాలో నమోదైన భూములకు సంబంధించి కొన్ని సందర్భాల్లో పాత సర్వే నంబర్లు, కొత్త సర్వే నంబర్లకు జరిగిన మార్పులు, సరిహద్దులు, భూముల విభజన తదితర వివరాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. పాత సర్వే నంబర్ల ఆధారంగా ఉన్న భూములు, అనంతరం వచ్చిన సర్వే నంబర్లలో మిగిలిపోయిన భూములు, సరిహద్దుల ఆధారంగా స్పష్టత అవసరమైన అంశాలను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు తదితర న్యాయస్థానాల తీర్పుల ఆధారంగా సంబంధిత భూములకు వర్తించే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. భూ రికార్డులకు సంబంధించి పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, పాత సర్వే నంబర్లు, సర్వే రికార్డులు, ఇతర సంబంధిత ప్రభుత్వ రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. కేవలం ఒక రికార్డును ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోకుండా, సంబంధిత అన్ని రికార్డులను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

**పట్టణ ప్రాంతాల్లో సీలింగ్ భూములపై ప్రత్యేక పరిశీలన**

పట్టణ ప్రాంతాల్లో గతంలో పట్టణ ప్రాంతాల్లో సీలింగ్ కు సంబంధించిన భూములు కూడా ఉన్నాయని, వాటికి సంబంధించిన రికార్డులను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, ముఖ్యంగా +ూ 765 వంటి ఉత్తర్వుల ఆధారంగా గతంలో జరిగిన చర్యలు, డిప్రెషన్/విముక్తి తదితర అంశాలను పరిశీలించి, అర్హత ఉన్న భూముల విషయంలో నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గతంలో భూ రికార్డులను సవరించుకోని వారు లేదా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయని వారు నిబంధనల ప్రకారం సంబంధిత సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం, రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ భూ రికార్డులను పరిశీలించుకోవాలని సూచించారు.

**హెచ్ఎండిఏ పరిధిలోని భూములపైనా పరిశీలన**

హెచ్ఎండిఏ పరిధిలోని భూములకు సంబంధించి కూడా రికార్డులను పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి చెందిన భూములు, ప్రభుత్వ ఆస్తులు మరియు చట్టపరంగా 22–ఏ పరిధిలోకి వచ్చే భూములను మాత్రమే సంబంధిత నిబంధనల ప్రకారం గుర్తించి జాబితాలో ఉంచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "జెన్యూన్ పట్టా భూమి ఏదైనా పొరపాటున 22–ఏ జాబితాలో నమోదై ఉంటే ప్రజలు అధైర్యపడాల్సిన అవసరం లేదు. అటువంటి భూములను కూడా త్వరలో పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులు మరియు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటాం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగకుండా, అందుబాటులో ఉన్న పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, పాత సర్వే వివరాలు, సరిహద్దులు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# బంగారు మైసమ్మ బోనాల ఏర్పాట్లపై సమీక్ష



**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** ఈ నెల 23న జరగనున్న బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, మేడిపల్లి సీఐ జలేందర్ రెడ్డి కలిసి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు పొగుల నర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, కొత్త కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పొగుల దిలీప్ రెడ్డి, రసాల వెంకటేష్ యాదవ్, ధనగళ్ల యాదగిరి, చిరాల నర్సింహా, ఆలయ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు అధిక లాభాలు

భూమి ఆరోగ్యం కోసం పంట మార్పిడి, అంతర పంటలు వేయాలి

ప్రధాన పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

రాజేంద్రనగర్ వ్యవసాయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ, శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత

మల్కారం రైతు వేదికలో ఆత్మ వారి ఆధ్వర్యంలో రైతులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

పాల్గొన్న వ్యవసాయ అధికారులు, సైంటిస్టులు





**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని రాజేంద్రనగర్ వ్యవసాయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ, శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం రైతు వేదికలో ఆత్మ వారి ఆధ్వర్యంలో రైతులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం రాజేంద్రనగర్ వ్యవసాయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీమతి శ్వేత తెలిపారు. ప్రత్యేక అతిథులుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన డాక్టర్ శ్రీధర్ సిద్ధి, సీనియర్ సైంటిస్ట్, వరి శాస్త్రవేత్త, డాక్టర్ అరుణశ్రీ, కీటక శాస్త్రవేత్త, వరి పరిశోధన విభాగం, డాక్టర్ స్రవంతి, ఉద్యాన శాస్త్రవేత్త, ఫార్మ్ డెవలప్మెంట్ యూనిట్ వారు రైతులకు వారు వేసుకునే పంటలను శాస్త్రీయ విధానంలో సాగు విధానం, పంటల వ్యయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. మార్కెట్ డిమాండ్ మేరకు రైతులు తమ పంటలను సాగు చేయాలని కోరారు.
ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం, ఎలినో ప్రభావం , విత్తనశుద్ధి, భూసార పరీక్షలు, పచ్చిరొట్ట ఎరువులు వినియోగం, రసాయన ఎరువుల యాజమాన్యం, నానో ఏరియా, నానో డ్రాప్, వరి మరియు కూరగాయల సాగులో మెలకువలు , సమగ్ర సస్యరక్షణ , పురుగు మందుల వినియోగం మొదలైన అంశాలపై రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
శిక్షణ పొందిన రైతులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు . రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా రసాయనాలు లేని పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. నేల సారం పెరిగి నీటి వినియోగం తగ్గుతుందని మరియు మార్కెట్లో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. మరియు వరి లో 25 – 30 రోజుల్లోపే నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాలి బాటలు కచ్చితంగా తీసుకోవాలని అన్నారు అధిక దిగుబడి నిచ్చే నూతన వంగడాలను రైతులకు శాస్త్రవేత్తలు పరిచయం చేశారు. భూమి ఆరోగ్యం కోసం పంట మార్పిడి, అంతర పంటలను వేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో మల్కారం ఉపసర్పంచ్ రోహిత్ కుమార్ , కాచారం ఉప సర్పంచ్ రాజ్ కుమార్, నానాజీ పూర్ ఉపసర్పంచ్ విజయ్ ,వార్డు సభ్యులు , వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్, ఆత్మ ఎటిఏం శ్రీవిద్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షులు సలీం పాషా కుటుంబాన్ని పరామర్శించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..



**శంకర్ పల్లి: ఆగస్టు18( ప్రజా జ్యోతి)** అనారోగ్యంతో సోమవారం రంగారెడ్డి జిల్లా టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు సలీం పాషా, మండల టి యు డబ్ల్యూ జె కార్యదర్శి ఎం డి. జిలాని ల మాతృమూర్తి మృతి చెందడంతో మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సలీం పాషా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేకూర్త గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, మా శెట్టి రాఘవేందర్ తదితరులు ఉన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య**

**శంషాబాద్ కు చేరుకున్న సిపిఐ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర**

**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల గంగయ్య అన్నారు. సిపిఐ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ కూడలిలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు ప్రభుత్వ విధానాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆర్థిక సామాజిక పరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.దేశంలోని నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని సత్యం విమర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలు వంటి ఘటనల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇలాంటి ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు, స్వతంత్ర సంస్థల పనితీరుపై ప్రజల్లో ఆందోళన నెలకొందని సత్యం అన్నారు. ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి ప్రయత్నాలు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని



పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై జరిగే ఉద్యమాలను అణచివేయడం కాకుండా, ప్రజల డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రస కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి, కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, పానుగంటి పర్వతాలు, బుద్ధుల జంగయ్య, ఓరుగంటి యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం, యాదగిరి,శివకుమార్, శ్రీదేవి, దత్తు నాయక్,క్రాంతి, వంశి, వర్ధన్ రెడ్డి, సుధాకర్, నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం

**ప్రజల శ్రమతో నిర్మితమైన రాజ్యంలో ప్రజలకే అధికారం ఉండాలనే పాపన్న సందేశం నేటికీ సజీవంగానే ఉంది**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** :గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ల ఆహ్వానాల మేరకు కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్, మూసాపేట్ లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అణగారిన వర్గాలు కేవలం పాలనను అనుసరించే ప్రజలు మాత్రమే కాదని అవసరమైతే తమ హక్కుల కోసం పోరాడగలరని, తమ నాయకత్వాన్ని తాము నిర్మించుకోగలరని పాపన్న తన జీవితంతో నిరూపించాడు అని అన్నారు. భూస్వాములు, దేశముఖ్ లు, జాగీర్దార్లు వంటి స్థానిక అధికార కేంద్రాల ఆధిపత్యం సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపేది అని ఈ పరిస్థితులను చూసిన పాపన్నలో తిరుగుబాటు భావం బలపడింది. అయితే తన అసంతృప్తిని వ్యక్తిగత పోరాటానికే పరిమితం చేయలేదు వివిధ సామాజిక వర్గాల ప్రజలను సమీకరించి ఒక శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించాడు. ప్రజల స్వయం పాలనకు ప్రతీకలు భారత చరిత్రలో రాజ్యాధికారం ప్రధానంగా వంశపారం పర్యంగా సంక్రమించిన కాలంలో, ఒక శ్రమజీవి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజల మద్దతుతో అధికారాన్ని నిర్మించడం విప్లవాత్మక పరిణామం. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి బాటలు వేసిన పోరాటయోధుడు అని పాపన్న జీవితంలో మనకు కనిపించే గొప్ప గుణం- ఓటమిని అంతి మంగా భావించకపోవడం. ఆయన జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి,



కొప్పిశెట్టి దినేష్, ఏఎంసీ డైరెక్టర్లు ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్, కేబుల్ శ్రీను, రంగ మోహన్, నితీష్ గౌడ్, మణి గౌడ్, స్వరూప గౌడ్, పొన్నం రజిత గౌడ్, బచ్చు మల్లి, ప్రభాకర్, కిరణ్, పాండు ముదిరాజ్, శ్రీధర చారి, కళ్యాణ్ బాబు, దుర్గ ప్రసాద్, గౌడ సంఘ సభ్యులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసి వేధిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్**

**పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని శంషాబాద్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**




**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని విమర్శించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ భారాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై మోపడం అన్యాయమన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు కాగా, వాటిని విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదన్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు,టిసి, మెమోలు, ఇతర విద్యా పత్రాలను కళాశాలలు తమ వద్ద ఉంచుకుని విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి షరతులు లేకుండా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసే విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వం విద్యార్థుల చదువును బాధ్యతగా చూడాలి తప్ప, ప్రైవేట్ కళాశాలల ఆర్థిక ప్రయోజనాలకు విద్యార్థులను బలిచేయకూడదని అన్నారు. పెండింగ్ నిధులను విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధాన వైఫల్యానికి నిదర్శనమన్నారు.రాష్ట్రంలో ఉన్నత విద్యను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచాలంటే స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ను ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేసే విధంగా శాశ్వతమైన నిధుల విడుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ఎస్ఎఫ్ఐ




నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయడంతో పాటు విద్యార్థుల సర్టిఫికెట్లను వెంటనే అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు తనిష్క్, అభినవ్, రుద్రాక్ష,సాయి హర్ష, నిహారిక, రామ్ చరణ్,తరుణ్,రాజేష్ విష్ణువర్ధన్, విధార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులపై జెడ్ సి శ్రీ వికాస్ మహతో పరిశీలన



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంపై అధికారులు దృష్టి సారించారు. ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో పెద్ద అంబర్పేట్, పసుమాముల, తారామతిపేట్, బాచారం ప్రాంతాల్లోని ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల భవనాల పరిస్థితి, మౌలిక వసతుల అవసరాలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంతమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలను మెరుగుపరచాల్సిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.పాఠశాలల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, విద్యార్థులకు మెరుగైన అభ్యసన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.పెద్ద అంబర్పేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సహకార సంఘానికి సహకరించండి

**రైతుల అభివృద్ధే నా లక్ష్యం**

**మేకగూడ పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్**

**అధికారులతో సమీక్ష సమావేశ నిర్వహించిన చైర్మన్ ప్రభాకర్**



**కొత్తూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం,అధికార సిబ్బంది కలిసి పనిచేస్తామని మేకగూడ పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ అన్నారు. మంగళవారం నందిగామ మండలంలోని మేకగూడ పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ అధ్యక్షతన అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ..సొసైటీ ఆర్థిక వనరులు,పంట, దీర్ఘకాలిక రుణ బకాయిల వసూళు ,,రుణాల మంజూరు తదితర అంశాలపై సమీక్షిస్తూ సమావేశంలో చర్చించారు.అదే విధంగా ప్రస్తుత పాలకవర్గ సభ్యులందరూ ఎలాంటి ఆర్భాటాలకు ప్రచారాలకు తావు ఇవ్వకుండా రైతులను సొసైటీని అభివృద్ధి పదంలో నడిపించడానికి పాలకవర్గ సభ్యులందరికీ కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ విగ్నేశ్వర్ రెడ్డి,డైరెక్టర్లు ఎం శ్రీను,ఎం ప్రవీణ్ రెడ్డి,పాముల శ్రీనివాస్,కేశముని రమేష్, సభావత్ శంకర్,మల్లికార్జున్ రెడ్డి,చాకలి యాదయ్య,ఎమ్మె శ్రీశైలం,ఎల్లారం రవీందర్ రెడ్డి, ఫరీదా బేగం,మామిళ్ళపల్లి మానెమ్మ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.వివేక్

**నియమించిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎం.రవీందర్, హరీష్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి)** : ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతున్న ఎస్.వివేక్ను తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ముఖ్య సమన్వయకర్త మహమ్మద్ ఫయాజ్ అలీ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.వివేక్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సంఘటితంగా పోరాడటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఉద్యోగులను సంఘటితం చేసి వారి కనీస హక్కుల సాధనతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ముఖ్య సమన్వయకర్త ఎం.డి.ఫయాజ్ అలీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫ్యాషన్ సిటీ బ్రాండ్ అంబాసిడర్‌గా కార్తిక్ ఆర్యన్



**హైదరాబాద్, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి) :** వాల్యూ రిటైల్ చైన్ ఫ్యాషన్ సిటీ తన బ్రాండ్ అంబాసిడర్‌గా జాతీయ అవార్డు గ్రహీత నటుడు కార్తిక్ ఆర్యన్‌ను నియమించినట్లు ఫ్యాషన్ సిటీ సీఈఓ అభిషేక్ ఖేమ్కా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్తిక్ ఆర్యన్, బజార్ రిటైల్ డైరెక్టర్, ఫ్యాషన్ సిటీ మార్కెటింగ్ హెడ్ ఉమేష్ శర్మతో కలసి ఆయన మాట్లాడుతూ సంస్థ 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతూ 13 రాష్ట్రాల్లో 250 స్టోర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఈ భాగస్వామ్యం ప్రకటించినట్లు చెప్పారు. 2002లో ప్రారంభమైన బజార్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, గృహోపకరణాలను అందుబాటు ధరల్లో అందిస్తోందని తెలిపారు. బ్రాండ్ విస్తరణ, వినియోగదారులతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

# పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం


బీజేపీ నేతలు అనంత్‌రెడ్డి, డా. వైభవ్‌రెడ్డి



**చేవెళ్ల, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ వీరుడు, బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి బీజేపీ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు పత్తి సత్యనారాయణ, చేగురి ప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు, శివకుమార్‌గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, అభిలాష్‌బాబు, బబ్లూ, అంజన్‌కుమార్, పురుషోత్తంరెడ్డి, చాకలి శ్రీనివాస్, రాజు, జైసింహారెడ్డి, రవి, గౌడ సంఘం నాయకులు రాఘవేందర్‌గౌడ్, రాము గౌడ్, తాళ్ల సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

మూసాపేట్ డివిజన్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** బహుజన రక్షకుడు, విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట్ జనతా నగర్‌లో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అణచివేతకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం మరియు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ, ఆత్మగౌరవ ప్రయాణం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, బాలరాజు గౌడ్, కర్క రవీందర్, అశోక్, గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, సంతోష్, నవీన్, కిరణ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# శామీర్ పేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి



**శామీర్ పేట, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగుజాడల్లో యువత పయనించాలని శామీర్ పేట గౌడ సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతిని పురస్కరించుకొని శామీర్ పేట కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి మంగళవారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు, మొగులులను ఎదిరించి గోల్కొండ కోటపై మొదటగా జెండా ఎగురవేసి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప వీరుడని తెలిపారు. యువత సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాస్కి సత్యనారాయణ గౌడ్(మాజీ ఉప సర్పంచ్), శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, శామీర్ పేట మండల సీ పీ ఐ పార్టీ కార్యదర్శి డిజి నరేంద్ర ప్రసాద్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు బండి శ్రీరాములు గౌడ్, యాస్కి యాదగిరి గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, యాస్కి సాయిబాబా గౌడ్, యాస్కి శోభన్ గౌడ్, బండి శేఖర్ గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, దూసరి శంకర్ గౌడ్, సత్య స్వామి గౌడ్, యాస్కి శ్రీకాంత్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న చేసిన పోరాటం చిరస్మరణీయం

టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** బహుజనుల బాగుకోసం కత్తిపట్టిన పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు మూసాపేటలోని జనతానగర్ లో శేఖర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయుడు అయ్యారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులకు సముచిత స్థానం కల్పించి గౌరవించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ తూము సంతోష్ , డివిజన్ ప్రెసిడెంట్ కలికోట శంకర్, సీనియర్ నాయకులు సునీల్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ సలీం, సీనియర్ నాయకులు చున్నుపాషా, కేబుల్ శ్రీను, మధు, సప్పిడి భాస్కర్, సచిన్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సుకు గవర్నర్ కు ఆహ్వానం



**హైదరాబాద్:** హైదరాబాదులో రెండు రోజుల పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు. మంగళవారం నాడు లోక భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్లను ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు. జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ ని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్ కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

# కుంగిన వంతెనపై అధికారుల నిర్లక్ష్యం

పరిశీలనలు కాదు.. ప్రజలకు తక్షణ పరిష్కారం కావాలి

బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్



**బాలానగర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, పట్టణ నగర్ డివిజన్ పరిధిలోగల నేతాజీ కాలనీ--శోభన కాలనీల మధ్య కాలువపై ఉన్న వంతెన కుంగిపోయి ప్రమాదకరంగా మారినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతెనకు ఆనుకుని భారీగా చెత్త పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సుమారు పది రోజుల క్రితం మాజీ కార్పొరేటర్, ఏఈ అధికారులు అక్కడికి వచ్చి పరిస్థితిని పరిశీలించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కుంగిపోయిన వంతెనతో పాటు పేరుకుపోయిన చెత్త కారణంగా ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే అధికారులు స్పందించాలని కాంచి మహేందర్ డిమాండ్ చేశారు. అధికారులు వచ్చారు.. పరిశీలించారు.. వెళ్లిపోయారు. కానీ సమస్య మాత్రం అలాగే ఉంది. పరిశీలనలు, హామీలతో సమస్య పరిష్కారం కాదు. ప్రజలకు తక్షణమే శాశ్వత పరిష్కారం కల్పించాలి" అని ఆయన అన్నారు. ఫతేనగర్‌లో నెలకొన్న ఈ పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించి కుంగిపోయిన వంతెనకు మరమ్మతులు చేపట్టడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కాంచి మహేందర్ కోరారు. "ఇదేనా మన ఫతేనగర్ పరిస్థితి?" అని ఆయన ప్రశ్నించారు.

# ఘనపూర్ లో వ్యవసాయ శిక్షణ కార్యక్రమం



**మేడ్చల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, రైతులకు అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ రంగంపై ఆధారపడిన యువతకు నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఇప్పటికే ఉన్న అనుభవాన్ని గుర్తించి మరింత మెరుగైన శిక్షణ అందించడమే కార్యక్రమ ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల వినియోగం, పంటల సాగులో మెరుగైన విధానాలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక అంశాలు, ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలను వివరించారు. రైతులు శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవచ్చని సూచించారు. వ్యవసాయ రంగంలో అనుభవం ఉన్న వారికి నైపుణ్యాలను గుర్తించి ధ్రువీకరణ, తదుపరి నైపుణ్యాభివృద్ధికి అవకాశం కల్పించే విధానాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. గ్రామస్థాయిలో వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ వెంకట్ రామ్ రెడ్డి, ఏఓ మాధవ రెడ్డి, హెచ్ఓ వెంకట రమణ, ఏఈఓ తేజస్విని , హెచ్ఈఓ సాగరిక, రైతులు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్ పల్లి బాలికల పాఠశాలలో ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి సమావేశం..




**శంకర్ పల్లి: ఆగస్టు(ప్రజా జ్యోతి)** ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి సమావేశం శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026- 27 సంవత్సరం గాను వివిధ ఆటల పోటీల గురించి చర్చించుకోవడం జరిగింది. కోకో , కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ఆటలను గురించి, నిర్వహణలో విధివిధానాల గురించి విద్యార్థుల అర్హత గురించి చర్చించడం జరిగింది. చేవెళ్ల, శంకర్ పల్లి మండలాల పీడీలు, పీఈటీలు, శంకర్ పల్లి మండల విద్యాధికారి రవీందర్, మహారాజ్ పేట్ హెచ్ఎం చిన్న కృష్ణారెడ్డి, జోనల్ సెక్రెటరీ బి. అరుంధతి, వివిధ పాఠశాలల పీడీలు బసవరాజు, పల్లవి, నాగ సంధ్య, సరిత. మల్లేష్. ప్రవీణ్. ఆనంద్, అనురాధ, అశోక్ లిటిల్ స్టార్ హై స్కూల్ కరస్పాండెంట్ సంజిత్ కుమార్ పిఈటిలు పాల్గొన్నారు.

# రూ.200 కోట్లు దాటిన విజీ స్మార్ట్ టీవీ అమ్మకాలు

**హైదరాబాద్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** డిష్ టీవీ గ్రూప్‌కు చెందిన విజీ స్మార్ట్ టీవీ ప్రారంభించిన తొలి ఏడాదిలోనే రూ.200 కోట్ల సమీకృత అమ్మకాలను అధిగమించిందని డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ దోభాల్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ సుఖ్‌ప్రీత్ సింగ్ తో కలసి ఆయన మాట్లాడుతూ కనెక్టెడ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యూహంలో భాగంగా విజీ ద్వారా లైవ్ టీవీ, ఒటిటి, ఎవిఒడి కంటెంట్‌ను ఒకే వేదికపై అందిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ విస్తృత డిస్ట్రిబ్యూషన్, రిటైల్ నెట్‌వర్క్‌తో టైర్-2, టైర్-3 నగరాల్లోనూ విజీ విస్తరిస్తున్నట్లు చెప్పారు. రూ.200 కోట్ల మైలురాయి కనెక్టెడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమన్నారు. లైవ్ టీవీ, ఒటిటి, ఎవిఒడిని ఒకే వీయింగ్ అనుభవంలోకి తీసుకురావడం విజీ ప్రత్యేకత అన్నారు.

# కూకట్‌పల్లి గౌడ్ సంగం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కూకట్‌పల్లి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ఈస్ట్ కమాన్ వద్ద కూకట్‌పల్లి గౌడ్ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 249వ డివిజన్ నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముకుల వెంకటేశ్వర్ రావు, గొట్టిముకుల జెశ్వంత్ రావు, బి. సంజీవ్ రావు, గుడెపు నాగరాజు, మేకల రమేష్, బి. జ్యోతి, కొండల్ రెడ్డి, టి. కృష్ణవేణి, గోవింద్ గౌడ్, గుండమల్ల రాజేంద్ర, మేకల మహేష్ బాబు, బచ్చాల రవి, అనిల్, కొమ్ము బాబు, శివ, వినయ్ గౌడ్, సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యం, పోరాట స్ఫూర్తి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కూకట్‌పల్లి గౌడ్ సంగం వారికి కాంగ్రెస్ పార్టీ 249వ డివిజన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడా విద్యకు ఎఐఎస్టిఎస్ ఇండియా-వైఐపిఇఎస్యూ భాగస్వామ్యం

**హైదరాబాద్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో క్రీడా విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు ఎఐఎస్టిఎస్ ఇండియా, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ(వైఐపిఇఎస్యూ) వ్యూహాత్మక విద్యా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వైఐపిఇఎస్యూ వైస్ ఛాన్సలర్ డా.కిశోర్ గోపీనాథన్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో ఎఐఎస్టిఎస్ ఇండియా పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్(పీజీసీపీ)ను సంయుక్తంగా అందించడంతో పాటు విద్యార్థి మార్పిడి, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ అనుసంధానం, ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఈ భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం తరపున హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మద్దతు ప్రకటించినట్లు చెప్పారు. ఈ భాగస్వామ్యం తెలంగాణ క్రీడా విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, భవిష్యత్ కామన్వెల్త్ క్రీడలు, 2036 ఒలింపిక్స్ లక్ష్యాలకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు.

# అనగారిన వర్గాల కోసం తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు...**

**బాలానగర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** ఆగస్టు 18న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. బాలానగర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ అధ్వర్యంలో బాలానగర్ ప్రధాన రహదారి వద్ద ఉన్న పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య హాజరై పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి




ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బాలు బహుజన కల బృందం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహకుడు పులి శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..అణగారిన వర్గాల మధ్య నుంచి ఎదిగి, వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని కొనియాడారు. సుమారు మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక అసమానతలు, దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న ఒక వ్యక్తి మాత్రమే కాదని.. ఒక చారిత్రక తిరుగుబాటు.. సామాన్యుడి నుంచి నాయకుడిగా, యోధుడిగా, పాలకుడిగా ఎదిగి తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసిన ప్రజా వీరుడుగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధత, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కలిగి ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజ్గిరి అధికార ప్రతినిధి మధు మోహన్, టీడీపీ కార్యదర్శి చిలకూరి హరిచంద్, ఐఎన్టీయూసీ నాయకుడు కూన రవీందర్ గౌడ్, బీజేపీ బాలానగర్ అధ్యక్షుడు డా. కిరణ్, న్యాయ నిపుణులు ఎల్. ఎస్. రావు, ఏమ్ఐఏమ్ నాయకుడు మహంకాళి శంకర్, కాంగ్రెస్ నాయకులు పులి శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దండు రవి గౌడ్, మహిళా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలను ముందుగా గుర్తించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** సరళీకృత ప్రొవిజనల్ ఎన్ఓసీలు భవనాలు, వివిధ సంస్థలకు ప్రొవిజనల్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను సరళీకరించి, వేగవంతమైన, పారదర్శకమైన,ప్రజలకు అనుకూలమైన విధానాన్ని అమలు చేయడంపై వర్క్‌షాప్‌లో దృష్టి సారించవచ్చు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అగ్నిమాపక భద్రతా అనుమతుల ప్రక్రియను సరళీకరించడం ద్వారా అనవసరమైన జాప్యాలను తగ్గించవచ్చు. అయితే, అత్యవసరమైన అగ్నిమాపక భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ ఉండకూడదు. సాంకేతికత ఆధారిత అగ్నిమాపక భద్రత, అగ్ని ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సెన్సర్లు, డ్రోన్లు, డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు వంటి ఆధునిక సాంకేతికతలను విస్తృతంగా వినియోగించాలి. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఆధునిక పొగ, ఉష్ణోగ్రత, గ్యాస్ సెన్సర్లు రియల్‌టైమ్‌లో ప్రమాద సంకేతాలను గుర్తించి హెచ్చరికలు జారీ చేయడం ద్వారా భవనాల్లోని ప్రజలు, అత్యవసర సేవా సిబ్బంది వేగంగా స్పందించేందుకు సహాయపడతాయి.స్మార్ట్ ఫైర్ డిటెక్షన్, ఏఐ ఆధారిత నిఘా,విశ్లేషణ వ్యవస్థల ద్వారా పొగ, మంటలు, అసాధారణ ఉష్ణోగ్రతలను ప్రారంభ దశలోనే గుర్తించి, పెద్ద ప్రమాదాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవచ్చు.డిజిటల్ ఫైర్ సేఫ్టీ తనిఖీలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగంతో తనిఖీలు,డాక్యుమెంటేషన్, ఎన్ఓసి ల ప్రాసెసింగ్, నిబంధనల అమలు పర్యవేక్షణను మరింతస మర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించవచ్చు.రియల్‌టైమ్ పర్యవేక్షణ,ఎల్ ఓ టి ఆధారిత వ్యవస్థల ద్వారా కీలకమైన భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించి, సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌లకు




చేరవేయడం ద్వారా వేగవంతమైన నిర్ణయాలు, సమర్థవంతమైన అత్యవసర చర్యలు చేపట్టవచ్చు.డ్రోన్లు, రోబోటిక్స్ వినియోగం అధిక ప్రమాదం ఉన్న,చేరుకోవడానికి కష్టమైన లేదా ప్రమాదకర ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేసేందుకు డ్రోన్లు,రోబోటిక్ వ్యవస్థలను వినియోగించవచ్చు. దీనివల్ల అగ్నిమాపక సిబ్బందిని నేరుగా ప్రమాదంలోకి పంపకుండా పరిస్థితిని అంచనా వేసే అవకాశం ఉంటుంది. పాత భవనాల్లో ఆధునిక భద్రతా వ్యవస్థల ఏర్పాటు,పాత భవనాల్లో ఆధునిక అగ్ని గుర్తింపు, అలారం, అగ్ని నియంత్రణ,సురక్షిత తరలింపు వ్యవస్థలను ఏర్పాటు చేసి వాటిని అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరాన్ని వర్క్‌షాప్‌లో వివరించవచ్చు.డిజైన్ దశ నుంచే ఫైర్ సేఫ్టీ, అగ్నిమాపక భద్రతను నిర్మాణం పూర్తయిన తర్వాత నిబంధనల అమలుగా కాకుండా, భవనాలు,మౌలిక వసతుల ప్రణాళిక, డిజైన్ దశ నుంచే అంతర్భాగంగా పరిగణించాలి. సామర్థ్య నిర్మాణం, ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, అగ్నిమాపక సిబ్బంది, భవన యజమానులు, ఫెసిలిటీ మేనేజర్లు తదితరులకు నిరంతర శిక్షణ, ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా అగ్ని ప్రమాదాలపై సన్నద్ధతను మరింత మెరుగుపరచాలి.సమగ్ర అత్యవసర ప్రతిస్పందన, అగ్ని ప్రమాదాల సమయంలో సమర్థవంతమైన చర్యలు చేపట్టేందుకు అగ్నిమాపక శాఖ, మున్సిపల్ అధికారులు,ఇంజనీర్లు, భవన యాజమాన్యాలు, అత్యవసర సేవా సంస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలి.

# సర్దార్ పాపన్నగౌడ్ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి...

**ఆయన పోరాటం చరిత్రలో నిలిచేలా కాంగ్రెస్ సర్కార్ కృషి...**
**ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేస్తాం..**
**తాటిచెట్లు నరికితే ఉపేక్షించాల్సిన అవసరంలేదు...**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ...**
**సర్దార్ పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు...**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 18 ప్రజా జ్యోతి:** తన జనం కోసం మొఘల్ చక్రవర్తులను సైతం ఎదురించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకుసాగాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా, చెరువుకట్టపై సర్దార్ విగ్రహానికి పూలమాల వేసి, ఘననివాళి అర్పించారు. పోరాటయోధుడి ధైర్యసాహసం, త్యాగాలను గుర్తుచేసుకున్న ఆయన... పాపన్న పోరాటం చరిత్ర మరువదన్నారు. తెలంగాణ గడ్డ నుంచి మొఘల్ పాలకులపై పోరాడిన పాపన్నగౌడ్ ధీరత్వం ఎప్పటికీ నిలిచిపోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పిన ఎమ్మెల్యే... ఇందులో భాగంగానే ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కులవృత్తుల పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్న మల్‌రెడ్డి రంగారెడ్డి... తాటిచెట్లను నరికే వారి పాలిట మరో పాపన్నగౌడ్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఇందుకు తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజానేత ధర్మభిక్షం విగ్రహాన్ని ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ప్రత్యేక స్థానం

**ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**
**పాపన్నగౌడ్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఘన నివాళులు**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 18 ప్రజా జ్యోతి:** బహుజన రాజ్యాధికార సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంత ప్రజల కోసం ధైర్యంగా పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ కేవలం ఒక వీరుడు మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ఆనాటి సామాజిక పరిస్థితుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాటం చేసిన ఆయన ధైర్యసాహసాలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ ప్రాంత చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రజల స్వాభిమానాన్ని కాపాడేందుకు ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలు, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్యామల భాస్కర్, కౌన్సిల్ సభ్యులు చిలుక బుగ్గ రాములు, కొండిగారి త్రిలోక్ కుమార్, గూడూరు గిరీష్, కొంద్రు శ్రీలత రాంబాబు, మంద జయ మహేష్, బీఆర్ఎస్వీ శివ సాయి తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

# వ్యసనాలకు దూరంగా.. ఆరోగ్యానికి చేరువగా!

**వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
**బ్రహ్మకుమారీస్ పిలుపు**
**చేవెళ్లలో కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు**






**చేవెళ్ల, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** వ్యసనాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు సంతోష్ కుమార్ అన్నారు. నశా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా చేవెళ్లలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల శ్రీచైతన్య, వివేకానంద కళాశాలల్లో వ్యసన విముక్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వ్యసనాలకు దూరంగా ఉంటామని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. మద్యం, మాదకద్రవ్యాలు, పొగాకు వంటి వ్యసనాలకు లోనై నేటి యువత విలువైన జీవితాన్ని కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యసన రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇందుకోసం అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు సామాజిక మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్ ప్రతినిధులు సంతోష్ కుమార్, బాల్ రెడ్డి, తిరుపతి;రెడ్డి, వేణు గోపాల్, పాండు యాదవ్, గోపాల్, భాగ్యలక్ష్మి, శశికళతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ం

# రావులపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు లక్షన్నర రూపాయల విలువైన స్టడీ మెటీరియల్ అందించిన పల్ రెడ్డి ఫౌండేషన్, పల్ టేక్ సాఫ్ట్వేర్ సంస్థ..

**ముఖ్య అతిథిగా పాల్గొన్న చేవెళ్ల ఆర్డిఓ పార్థ సింహారెడ్డి..**



**శంకర్ పల్లి: ఆగస్టు18( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండలం రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పల్ రెడ్డి ఫౌండేషన్, పల్ టేక్ సాఫ్ట్వేర్ సంస్థల సహకారంతో విద్యార్థులకు సుమారు లక్షన్నర రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు జామెట్రీ బాక్స్ నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్ తదితర వస్తువులను సంస్థ తరపున పల్ రెడ్డి రామ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఆర్డిఓ కె. పార్థ సింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులు చదువు కొరకు ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వంతోపాటు పలు ఎన్జీవో సంస్థలు, సి ఎస్ ఆర్ పథకం కింద పాఠశాలలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాయని చెప్పారు. మీరందరి ప్రోత్సాహంతో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్, మండల విద్యాధికారి రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ సువర్ణ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ సరిగా వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు జయసింహారెడ్డి, ఉపాధ్యాయులు సుజాత, చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంతి, మోహన్ రెడ్డి, ఆనంద్, రేష్మ బేగం చంద్రకళ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ వారసత్వ గుర్తింపు దిశగా ముడుమాల్‌కు కీలక అడుగు

**ఏఎస్ఐ హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా.నిహిల్ దాస్**



**హైదరాబాద్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల్‌లోని విశిష్ట మెగాలిథిక్ మెన్హిర్స్, స్టోన్ సర్కిల్స్, సమాధులు, భారీ శిలలను ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ), తెలంగాణ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ అధికారులు మంగళవారం సంయుక్తంగా పరిశీలించారు. ముడుమాల్ ఇప్పటికే యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో ఉందని ఏఎస్ఐ హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా.నిహిల్ దాస్ తెలిపారు. ఖగోళ, సూర్యగమన సంబంధిత అంశాలు, అరుదైన మెగాలిథిక్ నిర్మాణాలు దాని ఔట్ స్టాండింగ్ యూనివర్సల్ వే వాల్యూకు బలాన్నిస్తాయని పేర్కొన్నారు. ఏఎస్ఐ డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా.రోహిణి పాండే అంబేకర్ సహజ స్వరూపాన్ని కాపాడుతూ సంరక్షణ చేపట్టాలని, వాహనాల వినియోగాన్ని పరిమితం చేసి సందర్శకులను నడక ద్వారా ప్రదేశాన్ని సందర్శించేలా చూడాలని సూచించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొ.మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ యునెస్కో గుర్తింపు ప్రక్రియలో ఈ క్షేత్ర పరిశీలన కీలక ముందడుగని తెలిపారు. రాష్ట్ర టూరిజం, వారసత్వ శాఖలు, ఏఎస్ఐ, జిల్లా యంత్రాంగం, దక్కన్ హెరిటేజ్ అకాడమీ సమన్వయంతో అధ్యయనాలు, డాక్యుమెంటేషన్, సైట్ మేనేజ్‌మెంట్ పూర్తి చేస్తామన్నారు. అనంతరం ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురావస్తు, వారసత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, నిపుణులు ముడుమాల్ చారిత్రక ప్రాధాన్యం, సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కె.పి.రావు, క్షేత్ర, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సేవాలాల్ మహారాజ్ లారీ బ్రిక్స్ అండ్ సాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమ్లా నాయక్**

**ఇతర రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు లారీలను పట్టుకున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు**

**అత్తాపూర్ పోలీసులకు అప్పగింత, పోలీసులు, మైనింగ్ అధికారులు తనిఖీలు**





**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ మహారాజ్ లారీ బ్రిక్స్ అండ్ సాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమ్లా నాయక్ డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్తాపూర్ లో కొందరు వ్యక్తులు ఇతర రాష్ట్రాల నుంచి ఇసుకను అక్రమ రవాణా చేసే విక్రయిస్తున్నారని అత్తాపూర్ లోని సేవాలాల్ మహారాజ్ లారీ బ్రిక్స్ అండ్ సాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు గుర్తించి మూడు లారీలను పట్టుకొని అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. అనంతరం మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న మైనింగ్ అధికారులు లారీలోని ఇసుకను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు భీమ్లా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి మైనింగ్ అధికారులకు గండి కొట్టే విధంగా కొందరు లారీ యజమానులు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జీరో బిల్ పేరుతో తీసుకొని తీసుకువచ్చి అత్తాపూర్ హైదర్ షాకోట్ బండ్లగూడ బహదూర్పుర ఏరియాలో తక్కువ ధరకు ఇసుకను విక్రయిస్తున్నారన్నారు. దీంతో తెలంగాణకు సంబంధించిన ఇసుక విక్రయాలు కూడా ఎంతగానో నిలిచిపోయాయని దానివల్ల నిజాయితీగా వ్యాపారం చేసే ఇసుక వ్యాపారులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి రోడ్డు 20 లారీలు అక్రమంగా ఇసుక తరలిస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నారని అన్నారు పోలీసు, మైనింగ్ అధికారులు దృష్టి సారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ లారీ బ్రిక్స్ అండ్ సాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సుందర్ నాయక్, లింగం నాయక్, శివరాం నాయక్, వెంకటేష్ నాయక్, మాణిక్ నాయక్, సికిందర్ నాయక్, గోవింద నాయక్, పెంటే నాయక్, రాము నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పైసాపైసా కూడబెట్టి కొన్న ప్లాట్ మాయం!

**ఒకరికి అమ్మిన స్థలాన్ని తమకు విక్రయించారని బాధితుల ఆరోపణ**

**రూ లక్షలు పోయాయి... ప్లాట్ దక్కలేదు...**

**న్యాయం చేయాలంటూ కుటుంబం ఆందోళన**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించిన సొమ్ముకు మరికొంత అప్పు జోడించి సొంతింటి కలతో ఓ ప్లాట్ కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, ఈసీ పరిశీలించి అన్నీ సక్రమంగానే ఉన్నాయని నమ్మారు. ఎల్ఆర్ఎస్ కూడా చేయించుకున్నారు. కానీ ఏళ్ల తర్వాత అదే స్థలంలో మరొకరు నిర్మాణం చేపట్టడంతో వారి కల ఒక్కసారిగా కూలిపోయింది. ఇప్పుడు తమ చేతిలో ప్లాట్ లేక, పెట్టిన డబ్బులు తిరిగి రాక మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన గైని కళాధర్ కుటుంబం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణానికి చెందిన గైని కళాధర్ తండ్రి బాలయ్య 2013లో పర్వతాపూర్ రెవెన్యూ సాలార్‌జంగ్ కంచ సత్యనారాయణపురం కాలనీలోని ప్లాట్ నంబర్ ఈ/173ను మామిడి సదాలక్ష్మి వద్ద కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి డాక్యుమెంట్ నంబర్ 4744/2013గా రిజిస్ట్రేషన్ జరిగింది.ప్లాట్ కొనుగోలుకు ముందు లింక్ డాక్యుమెంట్లుబఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్‌ను పరిశీలించినట్లు బాధితులు చెబుతున్నారు. వాటి ప్రకారం 2002లో కారెడ్ల మల్లారెడ్డి నుంచి రఘుపతిగౌడ్ ప్లాట్‌ను కొనుగోలు చేయగా అనంతరం ఆయన నుంచి మామిడి సదాలక్ష్మి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయని చెప్పిన తర్వాతే తాము సదాలక్ష్మి వద్ద ప్లాట్ కొనుగోలు చేశామని కళాధర్ తెలిపారు. కొనుగోలు చేసిన వెంటనే ఎల్ఆర్ఎస్ కూడా చేయించుకున్నట్లు చెప్పారు.అయితే ఇదే ప్లాట్‌ను కారెడ్ల మల్లారెడ్డి 1982లోనే సుమతి అనే మహిళకు విక్రయించినట్లు తాజాగా తెలిసిందని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమతి 2021లో రంగారెడ్డి అనే వ్యక్తికి దానిని విక్రయించారని, ప్రస్తుతం ఆ స్థలంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు.

**ప్లాట్ లేదు... డబ్బులు లేవు**

"అప్పట్లోనే (2013లో) రూ.18 లక్షలు వెచ్చించి ప్లాట్ కొనుగోలు చేశాం. ఇప్పుడు ప్లాట్ మా చేతిలో లేదు... పెట్టిన డబ్బులూ తిరిగి రాలేదు. పైసాపైసా కూడబెట్టుకున్న సొమ్ముతో సొంతింటి కలను సాకారం చేసుకోవాలని అనుకున్నాం. కానీ ఇప్పుడు మా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది" అంటూ బాధిత కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ వివాదంతో కుటుంబం తీవ్ర మానసిక వేదనకు గురవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యకు త్వరగా పరిష్కారం చూపకపోతే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఎనభ సంవత్సరాల తల్లిదండ్రులు, భార్య పిల్లలతో కలిసి వాపోయారు. బాధిత కుటుంబం తీవ్ర మనోవేదనలో ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. శ్రీ రమణ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన కారెడ్ల మల్లారెడ్డికి ప్లాట్ల గత రిజిస్ట్రేషన్ల వివరాలు తెలిసే అవకాశం ఉన్నప్పటికీ ఒకే ప్లాట్‌ను వేర్వేరు సర్వే నంబర్లతో వేర్వేరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారని బాధితులు ఆరోపించారు. ఈ వ్యవహారం కారణంగా తాము ఆర్థికంగానే కాకుండా మానసికంగానూ తీవ్రంగా నష్టపోయామని తెలిపారు.రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, ఈసీ ఆధారంగా చట్టబద్ధంగానే ప్లాట్ కొనుగోలు చేసిన తమకు అన్యాయం జరిగిందని బాధితులు అంటున్నారు. ఇప్పటికైనా మల్లారెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని తాము కొనుగోలు చేసిన ప్లాట్‌ను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# ఘనంగా బహుజన విప్లవ వీరుడి జయంతి వేడుకలు



**జవహర్ నగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** అంబేద్కర్ నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా మంగళవారం అంబేద్కర్ నగర్లోని విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ నేలపై సామాన్య ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి తన ధైర్యసాహసాలతో గోల్కొండ ఖిలాను పాలించే స్థాయికి చేరుకున్న పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడని అన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ తన పరాక్రమంతో పోరాటం చేసిన పాపన్న గౌడ్ ధైర్యం, తెగువ, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ తాడి సహకార సంఘం అధ్యక్షులు కారింగుల రాజు గౌడ్ , కారింగుల శంకర్ గౌడ్, బండ కింది ప్రసాద్ గౌడ్ , వెంకటేష్ గౌడ్,అశోక్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, కారింగుల వెంకటేష్ గౌడ్, వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు గౌడ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్**

**సుల్తాన్ పల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**

రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి) అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సమానత్వం, బహుజనుల ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు శివ కుమార్, గౌడ సంఘం నాయకులు కాసుల సుధాకర్ గౌడ్, కుమార్ గౌడ్, శివ గౌడ్, రాజ గౌడ్, వెంకటేష్ గౌడ్, నోముల వెంకటేష్ గౌడ్, భీష్మ గౌడ్, దేవేందర్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తేరుపల్లి సిద్దయ్య, మైలారం రాజు, కటిక గణేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# పోల్కంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా పల్చం అబ్బయ్యగౌడ్



**ఇబ్రహీంపట్నం ఆగష్టు 18 ప్రజాజ్యోతి:** పోల్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పల్చం అబ్బయ్యగౌడ్ నియమితులయ్యారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావణమోని లింగం ముదిరాజ్ సమక్షంలో, గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్చం అబ్బయ్య గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామంలోని కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పల్చం అబ్బయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి గ్రామ సర్పంచ్గుండ్ల కొండల గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చెరుకూరి అండాలగిరి,బాలరెడ్డి, పంది కిషన్,గంటిల శంకర్,గురుకుల శీను, జక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# సహదేవ్ మృతి పట్ల కూన శ్రీనివాస్ గౌడ్ సంతాపం.. భౌతికకాయానికి నివాళులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 18(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారానికి చెందిన మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ప్రధాన అనుచరుడు, రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, జిహెచ్ఎంసి మాజీ వార్డు మెంబర్ ముత్యపాగ సహదేవ్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కూన శ్రీనివాస్ గౌడ్ సహదేవ్ నివాసానికి చేరుకుని, వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సహదేవ్ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. స్థానికంగా ఆలయ అభివృద్ధికి, ప్రజా కార్యక్రమాల్లో సహదేవ్ అందించిన సేవలను ఆయన స్మరించుకున్నారు.

# వాటర్ సరఫరా పెంపుపై పున్నారెడ్డి విజ్ఞప్తి.. వాటర్ బోర్డు అధికారులకు సన్మానం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 18(ప్రజా జ్యోతి )** వాటర్ బోర్డు అధికారులను సన్మానించిన ...మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి 45 నిమిషాలలో వస్తున్నటువంటి వాటర్ ని గంటకి పెంచవలసిందిగాలికోరడం జరిగినది సానుకూలంగా స్పందించిన వారు నెక్స్ట్ టైం నుంచి ఈ ఇంప్లిమెంటేషన్ అవుతుందని తెలియజేయడం జరిగినది చంద్రగిరి నగర్ చౌరస్తాలో చిన్న వాటర్ పైపులైనని పెద్ద వాటర్ పైప్ లైన్ కి కలపటం వలన చిత్తారమ్మ దేవి నగర్, భవాని నగర్ ,పి నగర్, పిఎం రెడ్డి నగర్ వాటర్ యొక్క ఫోర్స్ పెరగడం జరిగినది. దీనికి సహకరించిన డీజీఎం వికాస్ , డీజీఎం రవి , టెక్నికల్ ఆఫీసర్ కృపాకర్ రెడ్డి కాంట్రాక్టర్ కోటేశ్వరరావు .అదేవిధంగా లైన్మెన్ గంగాధర్ సన్మానం చేయడం జరిగినది. పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సహాయ సహకారాలు ఎప్పుడు ఉండాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్తారమ్మ దేవి నగర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగినది.

# వీరత్వానికి నిలువెత్తు నిదర్శనం.. సర్వాయి పాపన్న గౌడ్

**మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ జాం రవి**

**ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**



**శామీర్ పేట్, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి)** బహుజన చక్రవర్తి,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,గౌడ ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జాం రవి ముఖ్య అతిథిగా హాజరై, వీరారెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్వాయి పాపన్న గౌడ్ బడుగు,బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని,ఆయన ధైర్యసాహసాలు,సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసీఎమ్ఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్, నాయకులు వెంకట నరసింహారెడ్డి, దత్తు గౌడ్, భూమేష్ గౌడ్ , శ్రీనివాస్, బలరాం, రంగు నవీన్ గౌడ్,బాలేష్ గౌడ్, నర్సింహ, రవి గౌడ్, చిత్తయ్య, మాజీ ఎంపీటీసీ నాగరాజు, సాయి శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి స్పందించిన డీసీ సుధాంష్




**మేడ్చల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** 298వ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను గతంలో కాంగ్రెస్ నాయకులు డిప్యూటీ కమిషనర్ సుధాంష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన డీసీ సుధాంష్ మంగళవారం చర్యలు చేపట్టి పలు సమస్యలను పరిష్కరించారు. డివిజన్ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు జాకట దేవ, నారెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు గతంలో వీధిలైట్లు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు పలు ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్‌వర్క్, మరమ్మతు పనులు చేపట్టారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు మంచినీటి సరఫరా సమస్యలను కూడా పరిష్కరిస్తామని డీసీ సుధాంష్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న డీసీకి స్థానిక ప్రజలు, వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జవ్వాజి అనిల్ గౌడ్

సంగెంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**కొత్తూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** మొగల్ సామ్రాజ్య విస్తరణ ఎదిరించి బహుజన రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జవ్వాజి అనిల్ గౌడ్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కేశంపేట మండలంలోని సంగెంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జవ్వాజి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సామాన్య కుటుంబంలో జన్మించి బహుజన హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం పోరాటాలు చేశాడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో జవ్వాజి భూషణయ్య గౌడ్,బుర్ర పుండరీకం గౌడ్,చుక్క రమేష్ గౌడ్,బుర్ర తిరుమలేష్ గౌడ్, బుర్ర కుమార్ గౌడ్,కందూరి అంజయ్య గౌడ్,సట్లపల్లి మహేందర్ గౌడ్,సట్లపల్లి రమేష్ గౌడ్,సట్లపల్లి రవి గౌడ్, పెండ్లిమడుగు శివ శంకర్ గౌడ్, సట్లపల్లి అనిల్ గౌడ్, కందూరి చంద్రమౌళి గౌడ్,జవ్వాజి వినయ్ గౌడ్,పెండ్లిమడుగు వంశీ గౌడ్,కందూరి శివ గౌడ్, చుక్క వినయ్,చుక్క అభినయ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామాలు మరింత అభివృద్ధి

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

3.60 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ది పొందాలి



**యాచారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మౌలిక వసతుల కల్పనలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంతన్ గౌరెల్లి, కేసీ తండా, నల్లవెల్లి, నల్లవెల్లితండా, తమ్మలోనిగూడా, చౌదర్పల్లిలో యుజిడి, సిసి రోడ్ల పనులకు, టిజిఐఐసి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, నిధులతోను, కేసి తండాలో ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇప్పటికే అధికారుల ద్వారా నియోజకవర్గంలోని సమస్యలను సేకరించి ఎప్పటికప్పుడు సమస్యల్ని పరిష్కరించేలా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత జనాదరణ పెరుగుతుందని అన్నారు. మరోవైపు ప్రధానంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాపన్న పోరాటం.. బహుజనులకు స్ఫూర్తి

ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివశంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. మొఘల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని ఎదిరించి సామాన్యులు, బహుజనులను ఏకం చేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులర్పించారు.

# హిజ్రాలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి

శుభకార్యాల నిర్వాహకులకు ఇబ్బందులు కలిగించొద్దు

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

మేడిపల్లి సీఐ జలంధర్‌రెడ్డి



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** హిజ్రాలు తమ జీవన విధానాన్ని శాంతియుతంగా కొనసాగిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మేడిపల్లి సీఐ జలంధర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిజ్రాలకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ శుభకార్యాలు, నూతన వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాలు తదితర కార్యక్రమాల వద్ద నిర్వాహకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని సూచించారు. డబ్బుల కోసం నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేయడం, ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి శాంతియుతంగా జీవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఎవరైనా గొడవలు, వివాదాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఘర్షణలకు దిగకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పరస్పర గౌరవం, సామరస్యంతో మెలుగుతూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని సీఐ జలంధర్‌రెడ్డి కోరారు.

# ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

అభినందనలు తెలియజేసిన బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మండల ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.మసీద్ బండ,భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన ... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి శూల్యలింగం, ఉపాధ్యక్షులు సందీప్, జగన్మోహన్ గుప్తా, ఎన్నికైన ప్రతి కార్యవర్గ సభ్యులకు, అలాగే ఎన్నుకున్న సంఘం సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ,ఆర్యవైశ్య మండల అభివృద్ధికి,సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉండాలన్నారు,అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ఆర్యవైశ్య సంఘ సభ్యులను సంఘాలను కలుపుకునిపోతూ అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని,పేద, మధ్య తరగతి వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు, మీకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఫౌండర్ రాజు గుప్తా,అశోక్ గుప్తా,పాండు గుప్తా, రేఖ,ఆనంద్ గుప్తా,సంతోష్,కమలాకర్,ఇతర ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటానికి స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి



**నందిగాం ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** అణగారిన వర్గాల హక్కుల ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అన్నారు. నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెపల్లె కుమార్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాపరెడ్డి హాజరై ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలు ఎసీ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం బహుజనుల ఆత్మగౌరవం రాజాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు పాపన్న గౌడ్ నేటి తరానికి మార్గదర్శకం కావాలని అన్నారు ఆయన ఆశయాలు ఈనాటి యువత ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ సర్పంచ్ కొమ్ము కృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేళ.. చదువుకు చేయూత

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**చేవెళ్ల, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. దామరగిద్ద అంబేద్కర్ సంఘం సభ్యుడు హనోక్ ఆనంద్ తన మిత్రులతో కలిసి పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ.. తనపై అభిమానంతో యువకులు సేవా కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు చిన్నపాటి సహాయం కూడా వారి భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సిములు, మాజీ ఉపసర్పంచ్ మాల వెంకటయ్య, మాజీ బాబు జగ్జీవన్‌రామ్ అధ్యక్షుడు దప్పు రాజు, యువకులు, గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ





**శామీర్ పేట్ , ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట కు చెందిన కీ.శే. యాస్కి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాస్కి సత్యనారాయణ గౌడ్( మాజీ ఉప సర్పంచ్ ), యాస్కి సాయిబాబా గౌడ్-మంగమ్మ దంపతులు, యాస్కి అభినవ్ గౌడ్, యాస్కి రమ్యశ్రీ లు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# పోలీసు విధులకు ఆటంకం.. ఇద్దరి అరెస్ట్



**అల్వాల్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** భూళక్ష్మమ్మ ఆలయం వద్ద బోనాల బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగిస్తూ, న్యూసెన్స్‌కు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అల్వాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 17వ తేదీ అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఎంజీ నగర్‌లోని భూళక్ష్మమ్మ ఆలయం వద్ద బోనాల బందోబస్తు విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ దేవేందర్‌తో పాటు గోపాల్, పీసీ-1408, టీజీఎస్పీ పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నారు.ఈ సమయంలో తోలకట్టలో నివాసం ఉండే మీశాల సంతోష్ (20), జరిపోతుల దీపక్ (28) ఆలయ ప్రాంగణంలో న్యూసెన్స్ చేస్తూ ప్రజలకు, పోలీసులకు ఇబ్బంది కలిగించినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది విధులను అడ్డుకోవద్దని, ప్రజా శాంతికి భంగం కలిగించకుండా ఉండాలని సూచించినప్పటికీ వారు దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు పోలీసులు పేర్కొన్నారు.దీంతో ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి పై సంబంధిత చట్టపరమైన నిబంధనల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# బీఆర్ఎస్ యువనేత అన్నెపు ప్రభు ముదిరాజ్ నూతన గృహప్రవేశానికి హాజరైన కొనమొల శ్రీనివాస్



**రాజేంద్రనగర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ యువనేత అన్నెపు ప్రభు ముదిరాజ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ 119వ డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ హాజరై అన్నెపు ప్రభు ముదిరాజ్, కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నెపు ప్రభు ముదిరాజ్ కొనమొల్ల శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొనమొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన గృహంలో అన్నెపు ప్రభు ముదిరాజ్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబంలో ఎల్లప్పుడూ ఆనందం, ఐకమత్యం నెలకొనాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహప్రవేశం సందర్భంగా అన్నెపు ప్రభు ముదిరాజ్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# చదువే మధుయాష్కీ గౌడ్ ఎదుగుదలకు బాటలు వేసింది

## మధుయాష్కీ గౌడ్ ను ప్రశంసలతో ముంచెత్తిన సీఎం రేవంత్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు18(ప్రజాజ్యోతి)** టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ పై హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మధుయాష్కీ గౌడ్ ఎదుగుదలకు,ఆయన వ్యక్తిత్వ వికాసానికి చదువే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మధుయాష్కీ.. న్యాయవాదిగా తన ప్రతిభను చాటుకోవడంతో పాటు అమెరికా వరకు వెళ్లి తెలుగు సమాజానికి తన సేవలను అందించారని సీఎం కొనియాడారు. ప్రతిభ, పట్టుదల, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలగలిసిన అరుదైన వ్యక్తిత్వం మధుయాష్కి గౌడ్‌దని ప్రశంసించారు.చదువును కేవలం ఉద్యోగం, వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం చేయకుండా.. సమాజానికి ఉపయోగపడేలా మలుచుకున్న వ్యక్తి మధుయాష్కీ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. న్యాయవాదిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన,అనంతరం అమెరికాలో ఉన్న సమయంలోనూ ఎంతోమంది తెలుగు వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. విదేశీ గడ్డపై ఉన్నప్పటికీ మాతృభూమి, తెలుగు ప్రజలపై మమకారాన్ని వీడకుండా అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించారని అన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా స్వదేశానికి..ప్రజలకు సేవ చేయాలనే తపనతో మధుయాష్కీ గౌడ్ తిరిగి స్వదేశానికి వచ్చి రాజకీయాల్లోకి ప్రవేశించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే వేదికగా భావించిన ఆయన.. పార్లమెంట్ సభ్యుడిగా ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావిస్తూ తనదైన ముద్ర వేశారని అన్నారు.మధుయాష్కీ గౌడ్ రాజకీయ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు.విద్యతో వచ్చిన విజ్ఞానాన్ని, విదేశాల్లో సంపాదించిన అనుభవాన్ని ప్రజాసేవకు ఉపయోగించడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు.కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ సామాన్య ప్రజలతో మమేకమై ఉండటం మధుయాష్కీ గౌడ్‌లోని గొప్ప లక్షణమని రేవంత్‌రెడ్డి ప్రశంసించారు.విద్య.. సేవ.. రాజకీయ ప్రస్థానం చదువు ద్వారా అవకాశాలను అందిపుచ్చుకుని, న్యాయవాదిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుని, అమెరికాలో తెలుగు ప్రజలకు అండగా నిలిచి, చివరకు ప్రజాసేవ సంకల్పంతో స్వదేశానికి చేరుకున్న మధుయాష్కీ గౌడ్ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని సీఎం అన్నారు. ఆయన అనుభవం, పరిజ్ఞానం, ప్రజల పట్ల ఉన్న అంకితభావం సమాజానికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. మధుయాష్కీ గౌడ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ప్రతిభావంతుడైన విద్యావంతుడు, సమాజం పట్ల బాధ్యత కలిగిన నాయకుడు, ప్రజల కోసం నిరంతరం తపించే సేవకుడు అంటూ ప్రశంసలతో ముంచెత్తారు.

# పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి

## షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

## బహుజన వీరుడికి బిజెపి నేతల ఘన నివాళి

**నందిగామ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మొఘల్ పాలకులపై వీరోచితంగా పోరాడి ప్రజల కోసం నిలిచిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, పోరాట పటిమ, ప్రజల కోసం చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రజలతో కలిసి పోరాడేందుకు పాపన్న గౌడ్ స్ఫూర్తి తమకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఈసునాతి శ్రీనివాస్, బీజేపీ ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, కంచుకోట మహేష్, ఉపసర్పంచులు గంగాధర్, సుమన్ గౌడ్, యువ నాయకుడు వంశీకృష్ణ, కొదుర్గ్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, కొత్తూరు మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, టౌన్



ఉపాధ్యక్షుడు అల్లం అనిల్ గౌడ్, ఫరూక్‌నగర్ మండల జనరల్ సెక్రటరీ రఘు గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్ అప్ప, మల్చం మురళి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ చారి, ప్రశాంత్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, కాటం రాజు గౌడ్, అశోక్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భాను గౌడ్, నర్సింహ గౌడ్, వెంకటేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీధర్, పవన్ రెడ్డి, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** మియాపూర్ తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం, న్యాయం కోసం ధైర్యంగా పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రామిక శక్తి అవార్డు గ్రహీత ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి కార్యదర్శి, జిహెచ్ఎంసి లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ...పాపన్న గౌడ్ జీవితం ధైర్యానికి ప్రతీక ఆయన పోరాటం సమానత్వానికి స్ఫూర్తిగా ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఆయన జీవితం మార్గదర్శకం అని అన్నారు.సామాన్య కుటుంబం నుంచి ఎదిగి, అన్యాయాన్ని ఎదురించి, ప్రజల హక్కులు మరియు స్వాభిమానం కోసం పోరాడిన పాపన్న గౌడ్ చరిత్ర తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.పదవి



కోసం కాదు ప్రజల కోసం పోరాటం.అధికారం కోసం కాదు సమానత్వం కోసం ఉద్యమం.స్వార్థం కోసం కాదు సమాజం కోసం సేవ. ఇదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం మనకు అందించే గొప్ప సందేశం.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం, సమానత్వం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేద్దాం.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, బల్లింగ్ యాదగిరి గౌడ్,రమణ మూర్తి, సయ్యద్ గౌస్,ఓం ప్రకాష్ గౌడ్,రాచమల్ల నాగులు,కూన సత్యం గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, యాదగిరి గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్,కరుణాకర్ గౌడ్,ఇలియాస్ షరీఫ్,పల్లె మురళి గౌడ్,కావూరి ప్రసాద్, రవీందర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కృష్ణ గౌడ్, బాబుగౌడ్,సాయి కృష్ణ గౌడ్,ఏకాంత్ గౌడ్,వెంకటేష్ గౌడ్,ఎంఎస్ రాజు, నాగేశ్వరరావు,బాలకృష్ణ, గంగాల గణేష్ యాదవ్,తాండ్ర రామచందర్,రాములు గౌడ్, నర్సింహ గౌడ్,రాము,ఆనంద్ గౌడ్, సత్యనారాయణ,నర్సింగ్ రావు,లక్ష్మణ్ గుప్తా, శంకర్ గౌడ్,కృష్ణ, వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ,సత్య రెడ్డి,శంకర్, సుధాకర్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, ముక్తార్,సాజిద్, విష్ణు, కృష్ణ,సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా,రవి కుమార్ గౌడ్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూరు,భాగ్యలక్ష్మి,కల్పన ఏకాంత్ గౌడ్, అనిత,శేషిరేఖ,శ్రీజ రెడ్డి,జయ,పార్వతి,నాజియా మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అత్వెల్లిలో భూకబ్జా ఆరోపణలు.. రెవెన్యూ సర్వే చేపట్టాలని బాధితుల డిమాండ్

### ఏజీ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ స్థలంలోకి చొరబాటుకు యత్నిస్తున్నారని ఆరోపణ

మేడ్చల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి): మేడ్చల్ రెవెన్యూ పరిధి అత్వెల్లి గ్రామంలో భూ కబ్జాకు యత్నిస్తున్నాడని ఆరోపణలు తెరపైకి వచ్చాయి. గ్రామంలోని సర్వే నంబర్ 160లో అకౌంట్స్ జనరల్ ఆఫీస్ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ పేరుతో సుమారు 91 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఉస్మాన్ తెలిపారు. అయితే వెంచర్ పక్కనే ఉన్న సర్వే నంబర్ 161కు చెందిన మండల సంజీవ అనే వ్యక్తి తమ వెంచర్ పరిధిలోని సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఉస్మాన్.. తమ స్థలంలోకి అక్రమంగా చొరబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గత నెల అనగా జూన్ 24న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భూమి హద్దుల విషయంలో ఇప్పటికే రెవెన్యూ అధికారులతో సర్వే కూడా చేయించామని, పూర్తి స్థాయి స్పష్టత కోసం ఏడీ సర్వేకు దరఖాస్తు చేసుకున్నామని వివరించారు.

**‘కట్టు కాల్వ’ పేరుతో స్థలం ఆక్రమించే ప్రయత్నం?**

కట్టు కాల్వ పేరును చూపిస్తూ తమ వెంచర్‌కు చెందిన భూమిలో సుమారు రెండున్నర ఎకరాలకు



గా స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఉస్మాన్ ఆరోపించారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని, తమ భూమిలోకి చొరబాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**ఏడీ సర్వేతో హద్దులు తేల్చాలని విజ్ఞప్తి**

భూమి హద్దులపై నెలకొన్న వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఏడీ సర్వే పూర్తి చేయాలని సొసైటీ నిర్వాహకులు డిమాండ్ చేశారు. అధికారిక సర్వే ద్వారా హద్దులను స్పష్టంగా నిర్ధారించి, తమ భూమికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. భూ వివాదంపై ఇరుపక్షాల వాదనలు, అధికారిక సర్వే నివేదిక వెలువడిన తర్వాతే వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# పాపన్న గౌడ్ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకం

### నల్లవెల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు



**యాచారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లవెల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లవెల్లికి చెందిన గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి ఘనంగా పూలమాలతో నివాళి అర్పించారు. గ్రామ గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ..సామాజిక సమానత్వం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటికి స్ఫూర్తి దాయకమన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి గ్రామ గౌడ పెద్దలు గౌడ సోదరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం: అల్వాల్ బీజేపీ నాయకులు



**అల్వాల్, ఆగస్టు 18 ప్రజా జ్యోతి** అల్వాల్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ బీజేపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణలో సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన విప్లవ వీరుడని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలు, సమానత్వ భావాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ బీజేపీ నాయకులు మల్లికార్జున్ గౌడ్, మాధవ్, కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, లక్ష్మణ్, కృష్ణ రెడ్డి, మొయ్యి సుజాత, ఉదయ్ ప్రకాష్, అజిత్, సాయి, వినయ్, అనిల్, కర్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రైల్వే అండర్‌పాస్ పనుల పరిశీలన



**అల్వాల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** అల్వాల్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే అండర్‌పాస్ పనులను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఎల్‌సీ–249 ఆర్‌యూబీ, జనప్రియ 739 ఆర్‌యూబీ, లయోలా అకాడమీ ఆర్‌బీబీపీ–4, వెంకటాపురం ఆర్‌యూబీ బీపీ–5 ప్రాంతాల్లో పనుల పురోగతిని ఆయన సమీక్షించారు.హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే జోన్లకు చెందిన డీఈఎన్ స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించిన ఎంపీ.. కొనసాగుతున్న పనులు, ప్రారంభించాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్తగా చేపట్టాల్సిన పనులను దసరాలోపు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్యరెడ్డి, శ్రీనివాస్ వర్మ, జె. సురేందర్‌రెడ్డి, మొయి సుజాత, అర్బన్ అధ్యక్షుడు గిరి వర్ధన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బాటలో బహుజన రాజ్యాధికారం




**బోయినపల్లి, ఆగస్టు 18.(ప్రజా జ్యోతి):** సామాన్యుడిగా జన్మించి పేదలు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు, అణచివేతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి బహుజన రాజ్యాధికారానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బాటలు వేశారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా మంగళవారం బోయినపల్లి జయనగర్ చౌరస్తాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. మొఘలులు, భూస్వాముల దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాటం చేశారని తెలిపారు. స్వంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని భువనగిరి, వరంగల్ కోటలతో పాటు మొఘలుల ఆధీనంలో ఉన్న గోల్కొండ కోటను సైతం స్వాధీనం చేసుకున్న గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఆయన ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, అజయ్ కుమార్ గౌడ్, ఆనంద్ గౌడ్, టీంకు గౌడ్, శంకరయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్, కళ్యాణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# దసరాలోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేస్తాం

**సాగునీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం మీద ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శలు**





**మేడ్చల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పాలనలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినా ఆశించిన ఫలితాలు రాలేదని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్‌లోని శ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి గుట్ట వద్ద కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులను భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌తో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యానికి గల కారణాలను పరిశీలించి, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.1,212 కోట్లతో 2,030 గ్రామాలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు పూర్తిస్థాయిలో అమలు కాలేదని బీర్ల ఐలయ్య ఆరోపించారు. దాదాపు 1,400 గ్రామాలకు తాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తూ పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఢిల్లీకి వెళ్లి రూ.210 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఆయన తెలిపారు. మొత్తం 16 కిలోమీటర్ల మేర సాగునీరు అందించాల్సిన పనుల్లో ఇప్పటికే 11 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మిగిలిన నాలుగు కిలోమీటర్ల పనులకు అటవీశాఖ అనుమతులు పొందామని చెప్పారు. పనులను మరింత వేగవంతం చేసి దసరాలోగా ఆలేరు, భువనగిరి, మేడ్చల్ ప్రాంతాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని బీర్ల ఐలయ్య వెల్లడించారు.
ప్రతి వ్యక్తికి రోజుకు 100 లీటర్ల తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసి ప్రజలకు మౌలిక వసతులు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేక పూజలు
కార్యక్రమానికి ముందు అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కే. శిరీష కృష్ణారెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఓబీసీ జిల్లా చైర్మన్ రవి ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, అలియాబాద్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, మేడ్చల్ డివిజన్ అధ్యక్షుడు చాప రాజు, నాయకులు అశోక్‌రెడ్డి, రాజునాయక్, సంతోష్‌గౌడ్, నారాయణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి





**షాద్‌నగర్, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ట్రాఫిక్ శాఖ ఏసీపీ చంద్రశేఖర్ సూచించారు. షాద్‌నగర్‌లోని బుగ్గారెడ్డి గార్డెన్స్‌లో షాద్‌నగర్ పోలీస్ స్టేషన్, ఫీచర్ సిటీ ఆధ్వర్యంలో డ్రైవర్లు, వాహనదారులకు నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని ఏసీపీ హెచ్చరించారు. వాహనం నడిపేటప్పుడు పూర్తి దృష్టి రోడ్డుపైనే ఉంచాలని సూచించారు. దేశంలో ఏటా సుమారు 1.50 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, మానవ నిర్లక్ష్యం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని తెలిపారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.
సీఐ బి. శంకరయ్య మాట్లాడుతూ డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్ వినియోగం, అతివేగానికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, ఏఎస్ఐ ఆర్. రవీందర్, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ ఆశయాలు యువతకు ఆదర్శం



**అల్వాల్, ఆగస్టు 18 ప్రజా జ్యోతి** అల్వాల్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం చౌరస్తాలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను అల్వాల్ గౌడ సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంతరెడ్డి, రాష్ట్ర గౌడ సంఘం నేత నేమూరి సాయిరాం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం తన జీవితాంతం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ, అప్పటి మొఘల్ పాలకులను సైతం ధైర్యంగా ఎదిరించిన వీరయోధుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు.
ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్‌రెడ్డి, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, వేణుగౌడ్, శేఖర్, కృష్ణగౌడ్, శివ, సంజుగౌడ్, సూర్యకిరణ్, దేవేందర్, శ్రీనివాస్ గౌడ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

**బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయం**

**పాఠ్యా పుస్తకాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను చేర్చాలి**

**గౌడ సంఘం మండల అధ్యక్షుడు బత్తుల బాల కుమార్ గౌడ్.**



**తలకొండపల్లి,ఆగస్టు 17 ప్రజాజ్యోతి:** తలకొండపల్లి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తలకొండపల్లి ఎస్ఐ కె.శేఖర్ మాట్లాడుతూ....సర్వాయి పాపన్న గౌడ్ దోపిడీ దారులపై,అన్యాయంపై చేసిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.చట్టాన్ని గౌరవిస్తూ,సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని యువకులకు సూచించారు.పాపన్న గౌడ్ చూపిన తెగువ,ధైర్యాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షుడు బత్తుల బాల కుమార్ గౌడ్ మాట్లాడుతూ...సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.పాఠ్యాంశాలలో పాపన్న చరిత్రను చేర్చి బహుజన చక్రవర్తి యొక్క త్యాగాలను దేశానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.సర్వాయి పాపన్న గౌడ్ ఒకే గౌడ కులానికి చెందినవారు కాదని,అందరినీ కలుపుకొని పోయిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ కోటీశ్వర్,మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్,వార్డు మెంబర్లు లక్ష్మీకాంత్ గౌడ్,వెంకటేష్,జగన్,గౌడ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్,తిరుమణి రవి గౌడ్,తిరుమణి విష్ణు గౌడ్,అడ్వకేట్ కృష్ణ గౌడ్,స్వామి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,ప్రదీప్ గౌడ్,సురేష్ గౌడ్,పాండయ్య గౌడ్,నరేందర్ గౌడ్,మల్లయ్య గౌడ్,దేవేందర్ గౌడ్,మల్లేష్ గౌడ్,రవి గౌడ్,రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,కుమార్ గౌడ్,జగదీష్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,శివ గౌడ్,రాకేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,మధు గౌడ్,శేఖర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,కృష్ణయ్య గౌడ్,నరసింహ గౌడ్,రాజు గౌడ్,ప్రకాష్ గౌడ్,యుగేందర్ గౌడ్,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

**అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సన్నీ కిషోర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు**

**ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు**





**మొయినాబాద్: ఆగస్టు (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరులో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ యువజన సంఘం అధ్యక్షులు సన్నీ కిషోర్, మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ గరుగు రాజు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ రాంచందర్ ముదిరాజ్, 19వ వార్డు కౌన్సిలర్ జగపతి యాదవ్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. అనంతరం అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రశాంత్, విజయ్, జాషువా, కిషోర్, నిఖిల్ రాజు, జాగుల్, మహేందర్ తదితరులు టోర్నమెంట్ నిర్వహణలో పాల్గొన్నారు. యువతకు క్రీడా వేదిక కల్పించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు డి మహిళ మృతి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 16.08.2026 తేదీన సుమారు మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో,ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో పనిచేస్తున్న భారతి ముఖి (26 సంవత్సరాలు) పూజా అశోక్ అలోన్ (26 సంవత్సరాలు) భోజనం తీసుకురావడానికి ఐటిసి కోహెనూర్ సమీపానికి వెళ్లారు.భోజనం తీసుకుని తిరిగి ఇనార్బిట్ మాల్ వైపు వస్తూ, మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో టి జి-09-జి-0666 నంబర్ గల కారు డ్రైవర్ సంజుష్ వాహనాన్ని అధిక వేగంతో, నిర్లక్ష్యంగా నడుపుతూ భారతి ముఖిని ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో భారతి ముఖి తలకు తీవ్ర రక్తస్రావ గాయమైంది. వెంటనే ఆమెను అదే వాహనంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 1238/2026, సెక్షన్ 106(1) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది అని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు

**జయనగర్ కాలనీలో ఘనంగా 376వ జయంతి వేడుకలు**



**బోయిన్‌పల్లి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయనగర్ కాలనీ, పెద్ద తొక్కట్ట, న్యూ బోయిన్‌పల్లి వార్డు-1లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి జేఎంఆర్ అన్న హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.జయంతి వేడుకల్లో గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు, స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పించారు.

## చిలుకూరులో ఘనంగా నల్ల పోచమ్మ తల్లి బోనాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ**

**ఉత్సవాల్లో పాల్గొన్న 1వ వార్డు కౌన్సిలర్ చదువు శ్రీలత రామచందర్ ముదిరాజ్**



**మొయినాబాద్: ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామంలో నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ బోనాల ఉత్సవాల్లో చిలుకూరు 1వ వార్డు కౌన్సిలర్ చదువు శ్రీలత రామచందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నల్ల పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. భక్తుల కోలాహలం, డప్పు చప్పుళ్లతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గునుగుర్తి శిరీష కిరణ్‌తో పాటు గ్రామానికి చెందిన మహిళలు, యువత, భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను గ్రామస్థులు అభినందించారు.

# జీవో నంబర్ 97ను వెంటనే ఉపసంహరించుకోవాలి



**షాద్‌నగర్, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు ఆకాశ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల్లో ఆందోళనకు కారణమవుతోందని ఆకాశ్ నాయక్ తెలిపారు. దశాబ్దాలుగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ వ్యవస్థను ఈ నిర్ణయం బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయడం, ల్యాబ్‌లను ఆధునీకరించడం, హాస్టల్ సౌకర్యాలను అభివృద్ధి చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచాలని కోరారు. పీపీపీ విధానం ద్వారా విద్యా రంగంలో ప్రైవేటీకరణకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థను పరిరక్షించేందుకు జీవో నంబర్ 97ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆకాశ్ నాయక్ కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విజ్ఞప్తి చేశారు.

# కౌకూర్‌లో వెలుగులు.. భద్రతకు పెద్దపీట

మిషన్ బ్రైట్ కౌకూర్‌లో భాగంగా 4 స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు

**అల్వాల్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి )** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు నాయకత్వంలో యాప్రాల్ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 'మిషన్ బ్రైట్ కౌకూర్' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కౌకూర్‌లోని సమాల లక్ష్మీనగర్ ప్రాంతంలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, సురక్షిత రాకపోకలు కల్పించే ఉద్దేశంతో నాలుగు కొత్త స్ట్రీట్‌లైట్ పోల్స్‌తో పాటు కేబుల్ లైన్ల ఏర్పాటు పనులు చేపట్టారు. స్థానికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిరంతరం ఫాలోఅప్ చేయడం ద్వారా పనులకు మంజూరు తీసుకొచ్చి అమలు దిశగా తీసుకెళ్లిన మల్లికార్జున్ కృషిని స్థానికులు అభినందించారు. కౌకూర్ ప్రాంతంలో మొత్తం 65 కొత్త స్ట్రీట్‌లైట్ పోల్స్ మంజూరుకు సహకరించిన సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్‌కు, విద్యుత్ శాఖ డీఈ కవిత, సూపర్వైజర్ అశోక్‌కు మల్లికార్జున్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యం కోసం కౌకూర్‌ను మరింత వెలుగులమయం చేసే దిశగా 'మిషన్ బ్రైట్ కౌకూర్' కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ జనరల్ సెక్రటరీ శివరాజ్, యువ నాయకులు రాజ్‌కుమార్, కాలనీ పెద్దలు గౌరినాథ్, ధర్మారావు, ఎం.ఎస్. ఝా, శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్, యాదగిరి, ఆర్.కే. సింగ్, సాయి, కవిత తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం!

**ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంచుకోవాలి**

**చేవెళ్లలో టూర్స్ అండ్ ట్రావెల్స్ – ఓనర్స్ అసోసియేషన్ సదస్సు**




**చేవెళ్ల, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సీతల్ చౌహన్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ స్వాతి, ఎస్ఐ శిరీష సూచించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్‌లో చేవెళ్ల టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సేఫ్టీ, ట్రాఫిక్ అవేర్‌నెస్‌పై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వాహనదారులు రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండటంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేష్, బాల్‌రెడ్డి, పి.సురేష్‌కుమార్, పి.గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, దిలీప్, వరకుమార్, కృష్ణ, ప్రణయ్, శ్రీకాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

సదస్సులో చేవెళ్ల టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కనకమామిడి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా డి.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా శ్రీశైలంగౌడ్, సంయుక్త కార్యదర్శిగా రాజేందర్‌గౌడ్, కోశాధికారిగా రవీందర్, సంయుక్త కోశాధికారిగా డి.ఆంజనేయులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

# పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి

**అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**బోయిన్ పల్లి, ఆగస్టు 18.(ప్రజా జ్యోతి):** తెలంగాణ గడ్డపై జన్మించి అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు, ధైర్యశాలి, సామాజిక సమానత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ బీజేపీ కార్యవర్గ సభ్యులు బనుక మల్లికార్జున్ అన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బనుక మల్లికార్జున్ మాట్లాడుతూ.. 17వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేసి ప్రజల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. సామాన్య ప్రజల పక్షాన నిలిచి, తన ధైర్యసాహసాలతో ప్రజానీకానికి బలమైన నాయకుడిగా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ పోరాటం కేవలం రాజకీయ అధికారం కోసం మాత్రమే కాదని, బలహీన వర్గాలకు గౌరవం, పేదలకు న్యాయం, సమాజంలో సమానత్వం సాధించాలనే గొప్ప లక్ష్యంతో సాగిందని మల్లికార్జున్ అన్నారు. పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిజాయితీగా నిలబడితే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవచ్చని ఆయన జీవితం నిరూపించిందన్నారు. నేటి యువత సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ధైర్యం, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకుని సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం లభించేలా కృషి చేయాలని సూచించారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని బనుక మల్లికార్జున్ అన్నారు. తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, ప్రజాసేవ మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

. బోయిన్‌పల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్‌పల్లి, ఆగస్టు 18.(ప్రజా జ్యోతి):** అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగనిరతి నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం బోయిన్‌పల్లి జయనగర్ బస్‌స్టాప్ వద్ద న్యూ బోయిన్‌పల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాన్య ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన బహుజన వీరుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువతకు తెలియజేస్తూ, సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని శ్రీగణేష్ అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు లభించేలా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యూ బోయిన్‌పల్లి గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.




# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉద్యోగుల వినతి



**చేవెళ్ల, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** 104, ఎఫ్‌డీహెచ్‌ఎస్, డీఈఓ, సెక్యూరిటీ, డ్రైవర్లు, ఎల్టి ఫార్మసిస్టుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఈఓ, సెక్యూరిటీ, డ్రైవర్లకు సంబంధించి ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులకు సంబంధించి 2025 ఆగస్టు నుంచి 2026 ఫిబ్రవరి వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు సంబంధించిన బడ్జెట్ సి ఎఫ్ డబ్ల్యూ రెండుసార్లు తిరస్కరణకు గురైందని తెలిపారు. అకౌంట్ సెక్షన్ అధికారులను సంప్రదించగా రెండు రోజుల్లో బడ్జెట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. బడ్జెట్ విడుదలైన వెంటనే పెండింగ్ వేతనాలను చెల్లించి ఉద్యోగుల ఇబ్బందులను పరిష్కరించాలని వారు కోరారు.

# ఉచిత దీర్ఘకాలిక నీట్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పునాది శిక్షణా కేంద్రంలో బాలురకు శిక్షణ

దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 22

**మొయినాబాద్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి నీట్--2027 పరీక్ష కోసం ఉచిత దీర్ఘకాలిక శిక్షణ నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పునాది శిక్షణా కేంద్రం, చిలుకూరులో బాలురకు ఈ శిక్షణ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.
2025--26 విద్యా సంవత్సరంలో ఏదైనా గురుకుల పాఠశాల లేదా కళాశాలలో జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం విభాగంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, నీట్--2026 పరీక్ష రాసిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. మొత్తం వంద మంది విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, శిక్షణ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధికారిక అంతర్జాల వేదికను సందర్శించి నోటిఫికేషన్‌లోని పూర్తి వివరాలను చదివి అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ప్రతితో పాటు అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత జిల్లా గురుకుల సమన్వయ అధికారి కార్యాలయంలో సమర్పించాలి. సమన్వయ అధికారుల వివరాలు అధికారిక అంతర్జాల వేదికలో అందుబాటులో ఉంటాయి. చిలుకూరులోని పునాది శిక్షణా కేంద్రంలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదు. ఆగస్టు 22, 2026 దరఖాస్తుకు చివరి తేదీ. ప్రతిభ కలిగిన గురుకుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలుర పునాది శిక్షణా కేంద్రం చిలుకూరు ప్రధానాచార్యులు శ్రీ శౌరిరాజు సూచించారు.

# ఖానాపూర్‌లో పోచమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేత



**తలకొండపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో జరగనున్న పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ దుర్గాపురం అనిత శ్రీనివాస్ మంగళవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి గ్రామస్తులను ఆశీర్వదించడంతో పాటు, గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణం పూర్తయిన సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆహ్వానాన్ని స్వీకరించి, కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డప్పు. రఘురాములు, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అయోధ్య, శివాజీ, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న తలకొండపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల నిర్మాణం



**తలకొండపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల నిర్మాణ ప్రక్రియలో భాగంగా తలకొండపల్లి మండల నూతన కమిటీల నిర్మాణం ఈనెల 20న బుధవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరగనుందని ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి పొతుగంటి కృష్ణ మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కమిటీతో పాటు ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ మరియు ఇతర అనుబంధ సంఘాల నూతన కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ కుల పెద్దలు, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న జాతి శ్రేయస్సు కోరే నాయకులు, విద్యార్థులు, యువకులు, మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. అలాగే ఎమ్మార్పీఎస్ శ్రేణులు, గ్రామ, మండల, జిల్లా కమిటీల నాయకులు డ్రెస్ కోడ్ పాటించి, సమయానికి హాజరు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి చొరవతో వెల్జాల్ విద్యార్థులకు వెసులుబాటు

**కొత్త బస్సు రూట్ ప్రారంభం ఆనందం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు,విద్యార్థులు**

**బస్సు సౌకర్యం వల్ల 8 గ్రామాల ప్రజలకు వెలుసుబాటు**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అభినందనలు తెలిపిన గ్రామస్తులు**





**తలకొండపల్లి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు,తెలంగాణ పబ్లిక్ స్కూల్ కి వచ్చే విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల వలన బస్సు సమస్య ఎన్నో ఏండ్ల కలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిష్కారం చూపారు.కాంగ్రెస్ నాయకులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే కల్వకుర్తి డిపో మేనేజర్ తో మాట్లాడి చర్యలు తీసుకున్నారు.ఫలితంగా మంగళవారం మిడ్జిల్ నుండి వెల్జాల్ మీదుగా కొత్త బస్సు సర్వీసు ప్రారంభమైంది.ఉదయం 8:00 గంటలకు మిడ్జిల్ నుండి బయలుదేరి వాడియల్,వేముల,మసిగండ్లపల్లి,చెన్నంపల్లి,వెంకటాపూర్,అంతారం మీదుగా 9:00 గంటలకు వెల్జాల్ చేరుతుంది.కొత్త బస్సు రూట్ ప్రారంభం కావడం వలన ఆయా గ్రామాల ప్రజలు,విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ బస్సు సౌకర్యం వల్ల 8 గ్రామాల ప్రజలకు,విద్యార్థులకు వెలుసుబాటు కానుందని నాయకులు పేర్కొన్నారు.అనంతరం కండక్టర్ను,బస్సు డ్రైవర్ను వెంకటాపూర్ మరియు వెల్జాల్ గ్రామస్తులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందించే నాయకుడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అని నాయకులు కొనియాడారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.ఎమ్మెల్యే మాట ఇస్తే తప్పని మనిషని,గ్రామాల అభివృద్ధికి కృషి చేసే దూరదృష్టి గల నాయకుడని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఉప సర్పంచ్ శివ విజయ లక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,నాయకులు ఏ.అంజయ్య గౌడ్,ఎం.అంబాజీ,పి.అశోక్ బాబు,ముజీబుర్ రహమాన్,బి నర్సింలు,అజీజ్,ఏ.వెంకట్ రెడ్డి,వి.వెంకటేష్,సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,టి. కృష్ణయ్య గౌడ్,ఎస్.విజయ్ కుమార్,వి. రాజు,పులిజాల విష్ణు,ఏ శ్రీనివాస్ గౌడ్,ఏ. శ్రీశైలం గౌడ్,గడ్డం విజయ్,ఏ ప్రసాద్ గౌడ్,టి రాఘవేందర్ గౌడ్,సోప్పరి రాము,నాయకులు పబ్బతి వెంకటయ్య,సోప్పరి శ్రీను,గోర్రె అంజయ్య,ఢిల్లీ కాజా, రావిచెడ్, ఆంజనేయులు, మార్ల శీను,బూరమౌని సత్య యాదవ్ సొప్పరి తిరుపతి ,జంగయ్య, గుంత లక్ష్మీనారాయణ ,మర్ల నరసింహ,చంద్రయ్య ,శ్రీకాంత్ గౌడ్ శేఖర్,ఏం మోహన్ లాల్,వి.శాయి,దుబ్బ గణేష్,వార్డు సభ్యులు దూల శ్రీశైలం, సుభాన్,లకు మల్ల చెన్నకేశవులు, పి.సుల్తాన్ఆఫ్తాబ్,కే.యాదగిరి,ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రైల్వే పనులు త్వరగా పూర్తి చేయాలి

**రైల్వే అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఎంపీ ఈటల రాజేందర్**



**మేడ్చల్, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్ ప్రాంతంలో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి పనులను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రైల్వే ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా అండర్‌పాస్ బ్రిడ్జి పనుల పురోగతిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పనుల ప్రస్తుత పరిస్థితి, పురోగతి, నాణ్యతా ప్రమాణాలను ఎంపీ సమీక్షించారు. గుండ్లపోచంపల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకల విషయంలో ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రైల్వే పనుల ఆలస్యం కారణంగా వాహనదారులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఈటల రాజేందర్ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారికి ఉపశమనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో బీజేపీ రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కావేరీ శ్రీధర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, బీజేపీ నాయకులు జైతువాలా కిషన్, మలిగే అశోక్, వెంకటేష్ గౌడ్, ముక్కిడిగల్ల మహేష్, ఎస్. నవీన్, అభిలాష్, రైల్వే శాఖ ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లేఖతో బషీరాబాద్ సబ్ పోస్టాఫీస్ అప్‌గ్రేడ్ ఆధునీకరణకు చర్యలు

**కేంద్ర మంత్రి, ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మండల ప్రజలు**








**బషీరాబాద్, ఆగస్టు 18, ప్రజా జ్యోతి:** బషీరాబాద్ సబ్ పోస్టాఫీస్‌ను అప్‌గ్రేడ్ చేసి ఆధునీకరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఈ నెల 13న కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్‌కు లేఖ రాయడంతో సంబంధిత శాఖ అధికారులు స్పందించారు.ఈ నెల 17న బషీరాబాద్ పోస్టాఫీస్‌ను అప్‌గ్రేడ్ చేసి ఆధునిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖకు నివేదిక పంపినట్లు తెలిపారు. పోస్టాఫీస్ ఆధునీకరణ పూర్తయితే బషీరాబాద్ మండల ప్రజలకు మరింత మెరుగైన పోస్టల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అదేవిధంగా స్థానిక, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కృషి చేస్తున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి,స్పందించి కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కి, వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు యు రమేష్ కుమార్, బషీరాబాద్ మండల బిజెపి సీనియర్ నాయకుడు రాజు కులకర్ణ , స్థానిక నాయకులు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పోస్టాఫీస్ అప్‌గ్రేడ్‌తో ప్రజలకు సేవలు మరింత సులభతరం కానున్నాయని వారు పేర్కొన్నారు.

## శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం టెంకాయల వేలం పాట



**కుల్కచర్ల మండలం ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామపంచాయతీలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి పాంబండ రామలింగేశ్వర స్వామి శ్రావణమాసం చిన్న జాతర పురస్కరించుకొని తేది 04-09-2026 నుండి 13-09-2026 వరకు టెంకాయలు అమ్ముకొనుటకు హక్కు బహిరంగ వేలం తేది, 18-08-20266 నాడు నిర్వహించారు ఇట్టి వేలం పాట బి. శివప్రసాద్ గ్రామం బండవెల్కిచర్ల 2,73,000-/- అక్షరాలా రెండు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలుకు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి జి బాలనర్సయ్య పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్ గ్రామ సర్పంచ్ మడుగు శ్రీనయ్య ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి కమిటీ సభ్యులు దేవాలయం అర్చకులు దశరథం పాండు శర్మ గ్రామస్తులు తడుతరులు పాల్గొన్నారు..

## నిరుపేద ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ ద్వారా చేయుత



**తలకొండపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబాల ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం అందించారు.మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ ట్రస్టు ద్వారా మండల కేంద్రానికి చెందిన పేరుమల్ల అమరేందర్ ఇంటి నిర్మాణ ఫినిషింగ్ కొరకు మంగళవారం సిమెంట్ అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.నిరుపేదలకు అండగా ఉండే గుణం ఉప్పల వెంకటేష్ కి ఉందని,ఆయన సేవలు అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,వార్డు సభ్యులు మల్లేశ్వరిజంగయ్య,సీనియర్ నాయకులు రవికుమార్,దశరథం, శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన అభిమానులు

**శుభాకాంక్షలు చెప్పిన బేడ బుడిగ జంగం సంక్షేమ సంఘం సభ్యులు**



**తాండూరు ఆగస్టు 18 ప్రజా జ్యోతి :-**వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్,ఏఎంసి వైస్ చైర్మన్ కాసిం లను బేడ బుడిగ జంగం సంక్షేమ సంఘం తరపున మంగళవారం రోజు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెండవ సారి అవకాశం రావడం సంతోషకారమని గుర్తు చేశారు.ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భారతకవి అజంత,ఉపాధ్యక్షులు భారతకవి వెంకటేష్, కడమంచి కేశవులు,ప్రధాన కార్యదర్శి సంకు మొగుల ప్ప,గౌరవ అధ్యక్షుడు కడ మంచి ఆశప్ప, కోశాధికారి సిరిగిరి మొగులప్ప,సలహాదారులు భారతకవి నరేష్, సిరిగిరి శేఖర్, సభ్యులు భారతికవి గణేష్,రుద్రాక్షల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు ఇస్తాం


**పలు ఫర్టిలైజర్లను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు**






**తాండూరు ఆగస్టు 18 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలను లను తాండూర్ ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, తహసిల్దార్ తార సింగ్ , మండల వ్యవసాయ అధికారి కొమురయ్య, పట్టణ ఎస్సై లతో పాటు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్నీ ఫెర్టిలైజర్ దుఖాణాలను చేయడం జరిగింది అన్నారు. ఎవరైనా నకిలీ ఎరువులు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా నకిలీ డిఎపి (ఎరువుల)నిల్వలు ఏమైనా ఉన్నాయా అనే దానిపై పరిశీలన చేశామని చెప్పారు. రైతులకు మంచి నాణ్యత కలిగిన ఎరువుల విక్రయాలనే జరుపాలని సూచించారు.అదేవిదంగా అధిక ధరలకు విక్రయించిన తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ పలు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి





**కొడంగల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కాడ కార్యాలయం లో పంచాయతీ రాజ్, ఆర్ పి అండ్ బి, టి డబ్ల్యు ఐ డి సి,, ఇంటిగెషన్ శాఖ ల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్, టి డబ్ల్యూ ఐ డి సి, ఇరిగేషన్ విద్యుత్ శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అంగన్వాడీ బిల్డింగ్ లు, జి పి బిల్డింగ్ లు అదనపు గదుల నిర్మాణ పనులు టెండర్ కోడ్ చేసి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు.మండల ఎం పి డి ఓ లు, మండల స్పెషల్ అధికారుల సమన్వయము తో కొడంగల్ అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలని అధికారులకు ఆదేశించారు.
ఇందిరమ్మ ఇండ్ల కు సంబందించి దరఖాస్తు లు తీసుకోవాలని,చేయూత పెన్షన్ లకు సంబందించి దరఖాస్తు లను ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు,కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జడ్ పి సి ఇ ఓ సుధీర్,ఆర్ అండ్ బి సి ఇ వసంత నాయక్, సంబంధిత అధికారులు, ఎం పి డి ఓ లు, ఇంజనీర్ లు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి మూడు కోట్లు కేటాయించాలి



**కొడంగల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం లోని కొడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 3 కోట్ల రూపాయలు కేటాయిం చాలని కొడంగల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దోమ దాము సీఎం రేవంత్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ నాయకులు దస్తప్ప, అశోక్, సాయిలు, రమేష్, లక్షమప. పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో అడ్మిషన్లకు ఆగస్టు 31 వరకు అవకాశం

పరిగి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టిఓఎస్ఎస్) ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపహాడ్ ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహదూర్ తెలిపారు. అడ్మిషన్ ఫీజును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఆగష్టు 31 వరకు చెల్లించి ప్రవేశాలు పొందవచ్చని ఆయన వెల్లడించారు. చదువును మధ్యలో నిలిపివేసిన వారు, వివిధ కారణాల వల్ల సాధారణ పాఠశాల విద్యను కొనసాగించలేకపోయిన వారు, తమ విద్యార్హతలను మెరుగుపరుచుకోవాలనుకునే అభ్యాసకులకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. టిఓఎస్ఎస్ లో పదవ తరగతి (ఎస్ ఎస్ సి ), ఇంటర్మీడియట్ స్థాయిలో హెచ్ఇసి, సిఇసి, యంఇసి తదితర కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఓపెన్ స్కూల్ విధానం ద్వారా విద్యను కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన విద్యార్హతలను పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యాసకులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా అడ్మిషన్ పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు 96038 09070, 88979 27485 ఫోన్ నంబర్ లకు సంప్రదించాలని తెలిపారు.

# స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు గడిచిన అసమానతలు వెంటాడుతున్నాయి

**డిల్లీ విద్యార్థుల స్ఫూర్తితో సామాజికోద్యమాలు చేస్తాం**

**కేవీపీఎస్ జిల్లా సెమినార్ లో జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**





**తాండూరు ఆగస్టు 18 ప్రజా జ్యోతి:-** దేశానికి స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా కూడా దేశంలో అసమానతలు తొలగిపోలేవని సామాజిక ఆర్థిక రాజకీయ అంతరాలను అంతం చేయడం ద్వారానే సామాజిక న్యాయం సిద్ధిస్తుందని జెన్ జీ తరం సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర వసతి గృహంలో కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో "80 ఏళ్ల స్వాతంత్ర్యం సామాజిక న్యాయం' అనే అంశంపై జిల్లా సెమినార్ ను నిర్వహించారు. ఇట్టి సెమినార్ కు ముఖ్యఅతిథిలుగా హాజరైన కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలిమల్కయ్య మాట్లాడుతూ దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకి దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని విమర్శించారు. ప్రత్యేకించి ఉత్తర ప్రదేశ్ లో గత పన్నెండ్ల కాలంలో 59 వేల దౌర్జన్యాలు జరిగాయని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ లోనే దౌర్జన్యాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు ఢిల్లీ కేంద్రంగా రిజర్వేషన్ హటావో ఆందోళన చేస్తున్న వారివెనుక ఆర్ఎస్ఎస్ బిజెపి హస్తంఉందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ దళితులు బలహీన వర్గాలు మైనార్టీలకు వ్యతిరేకంగా ఉంటుందనే వాస్తవాన్ని గ్రహించి బిజెపి మనువాద మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా యువతరం ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, బీహార్, ఢిల్లీ రాష్ట్రాల్లో దళితులపై గంటకు 15 దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. రాజ్యాంగ బద్ధంగా రూపొందించిన ఎన్నికల కమిషన్ ఈడి, సిబిఐ వంటి స్వతంత్ర సంస్థలను కూడ బీజేపీ గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతుందన్నారు. బిజెపి విధానాల ఫలితంగా గౌతం ఆదాని ప్రపంచంలో అతిపెద్ద రెండవ కుబేరుడుగా ఒకవైపు ఎదిగితే మరొకవైపున 46 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని చెప్పారు. లక్షల కోట్ల రూపాయలు బడా పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుందని మరోవైపున పేదలపై మోయలేని భారాలు మోపుతుందని విమర్శించారు. రోజురోజుకు అసమాన తలు పెరుగుదల దేశ అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందన్నారు. దేశం లో రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. కులాన్ని రద్దు చేయడం ద్వారా రిజర్వేషన్లు లేకుండా పోతాయని కులాన్ని రద్దు చేసే ధైర్యం కేంద్రంలోని బిజెపి సర్కార్ కు ఉందా అని ప్రశ్నించారు. కుల వివక్ష అంటరానితనం 80 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా కొనసాగడం దేశ పాలకులు సిగ్గుతో తలదించుకోవాలని చెప్పారు. సాటి మనిషిని మనిషిగా ప్రేమించలేని వాళ్లే మత కలహాలు సృష్టించి దేశ ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, స్వేరో జిల్లా నాయకులు శివకుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ అండ్ మెడికల్ హబ్ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ అధికారులు





**కొడంగల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం హకీంపేట్ నందు చేపడుతున్న వివిధ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం దుద్యాల మండలం హకీంపేట్ లో చేపడుతున్నఎడ్యుకేషన్ హబ్ లో ప్రతి ఒక సైట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, కళాశాల లు, ఫిజియోతెరఫీ, వెటర్నరీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం గా జరగాలని, నిర్మాణ పనులన్ని యు నాణ్యతో ఉండాలని, అదనంగా లేబర్ ను నియమించి పనులు వేగంగా జరిగేలా చూడాలని,ప్రతి వారం నిర్ధారించిన లక్ష్యం మేరకు పనుల పురోగతి ఉండాలన్నారు. ప్రతి సైట్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. అనంతరం దుద్యాల మండలం ఇంటిగ్రెటెడ్ మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,కోడంగల్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇ డబ్ల్యు ఐ డి సి విజయ భాస్కర్, ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు ఉన్నారు.

# భవిష్యత్‌లో మరిన్ని ప్రపంచస్థాయి విజయాలు సాధించాలి

**స్కేటింగ్ లో జాతీయ స్థాయి రికార్డ్ సాధించిన 32 మంది చిన్నారులను అభినందించిన జిల్లా ఎస్పీసునిత రెడ్డి,**

**80 నిమిషాల నాన్‌స్టాప్ స్కేటింగ్‌తో వనపర్తి విద్యార్థుల అరుదైన రికార్డ్ స్కేటింగ్ విన్యాసాలతో ఆకట్టుకున్న చిన్నారులు**

**క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదలకు ప్రతీకగా నిలిచిన 32 మంది విద్యార్థులు**



**వనపర్తి :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బౌరంపేట్‌లో మిషన్ స్కేటింగ్ అకాడమీ పూణే వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక 80 నిమిషాల నాన్‌స్టాప్ స్కేటింగ్ ఈవెంట్‌లో వనపర్తి జిల్లాకు చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొని అరుదైన జాతీయ స్థాయి రికార్డ్ సాధించారు. ఎటువంటి విరామం లేకుండా 80 నిమిషాల పాటు నిరంతరంగా స్కేటింగ్ చేస్తూ విద్యార్థులు తమ అద్భుత ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణను చాటుకున్నారు. ఈ ఘనతకు గుర్తింపుగా విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. జాతీయ రికార్డు సాధించిన విద్యార్థులు, కోచ్ రాథోడ్ కిషన్, నిర్వాహకులు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ని మర్యాదపూర్వ కంగా కలిసి తమ విజయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో స్కేటింగ్ ద్వారా చేసిన అద్భుత విన్యాసాలను ప్రదర్శించగా జిల్లా ఎస్పీ ఆసక్తిగా తిలకించి చిన్నారుల ప్రతిభకు ముగ్ధులయ్యారు. 80 నిమిషాల పాటు నిరంతరంగా స్కేటింగ్ చేసి రికార్డ్ సాధించడమే కాకుండా, స్కేటింగ్‌లో విద్యార్థులు ప్రదర్శించిన వేగం, సమన్వయం, సమతుల్యత, క్రమశిక్షణను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే మంచి ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి రికార్డు సాధించడం వనపర్తి జిల్లాకు గర్వకారణం. మీలో కనిపిస్తున్న క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల ఎంతో అభినందనీయం" అని ప్రశంసించారు. క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాదు.. క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప సాధనం. 80 నిమిషాల పాటు నిరంతరంగా స్కేటింగ్ చేసి జాతీయ స్థాయి రికార్డ్ సాధించడం సాధారణ విషయం కాదు. ఇది మీ కృషి, మీ తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వానికి నిదర్శనం. ఈ విజయంతో సంతృప్తి చెందకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి వనపర్తి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ విద్యార్థులను ప్రోత్సహించారు. వనపర్తి జిల్లా నుంచి ఒకేసారి 32 మంది విద్యార్థులు జాతీయ స్థాయి రికార్డ్ సాధించడం జిల్లా క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని కోచ్ రాథోడ్ కిషన్ తెలిపారు. ఈ విజయం విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు ఇతర చిన్నారులకు కూడా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థుల తల్లిదండ్రులు, కోచ్ రాథోడ్ కిషన్, నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు ఇదే క్రీడాస్ఫూర్తి, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగి భవిష్యత్‌లో మరిన్ని ప్రపంచస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వనపర్తి చిన్నారుల స్కేటింగ్ ప్రతిభకు జిల్లా పోలీసు కార్యాలయం వేదికగా ఎస్పీ స్వయంగా ప్రశంసలు అందించడం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, ఎస్సై జగన్ మోహన్, స్కేటింగ్ కోచ్, కిషన్ స్కేటింగ్ చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఇసుక వేలం





**బషీరాబాద్, ఆగస్టు 18, ప్రజా జ్యోతి:**అక్రమంగా తరలిస్తున్న ఇసుకను సీజ్ చేసిన బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిల్వ ఉంచిన ఇసుకను ఈ నెల 21న వేలం వేయనున్నట్లు బషీరాబాద్ తహశీల్దార్ షాహిదా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన ఇసుక సుమారు రూ.27 వేల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వేలంలో పాల్గొనదలచిన వారు బషీరాబాద్ తహశీల్దార్ పేరుతో ఇసుక అంచనా విలువలో 20 శాతం మొత్తానికి డీడీ తీసుకురావాలని సూచించారు. డీడీతో ఈ నెల 21న బషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగే వేలంలో పాల్గొనాలని తహశీల్దార్ తెలిపారు.

# కేసారం అభివృద్ధిలో మరో మైలురాయి..

**మహిళా శక్తి భవనానికి ఘనంగా భూమిపూజ**



**మోమిన్‌పేట్. ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండలంలోని కేసారం గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ఊతమిచ్చేలా నిర్మించనున్న ఈ భవనం గ్రామ మహిళలకు ఉపయోగకరంగా ఉండనుంది. మహిళా శక్తి భవన నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దప్పు ఆనందం పేరు మీద ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధితో పాటు మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర సామాజిక కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ చైర్మన్ లాయల్ అలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య, మహిపాల్, ఉపసర్పంచ్ మంజుల ప్రభు, అశోక్,సురేష్ ,ఫయాజ్ తో పాటు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కేసారం గ్రామంలో వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామ మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య తెలిపారు.

# కొండగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు...**



**జగిత్యాల :** కొండగట్టు వద్ద కరీంనగర్?జగిత్యాల ప్రధాన రహదారిపై నిన్న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ గారు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వాహన వేగం తదితర అంశాలపై సంబంధిత పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, వాస్తవాలను వెలికితీసే విధంగా దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా నడుపుతూ, ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని, ప్రధాన రహదారులపై మరింత అప్రమత్తంగా ప్రయాణించాలని తెలిపారు.